ఆటో డ్రైవర్లు నిబంధనలు పాటించాలి

చండూరు సీఐ వెంకటయ్య



నవతెలంగాణ-చండూరు

ఆటో డ్రైవర్లు రోడ్డు నిబంధనలు పాటించాలని, ఎవరైనా అతిక్రమించి ప్రయాణికులకు ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని సిఐ వెంకటయ్య హెచ్చరించారు. శనివారం పోలీస్ స్టేషన్లో చండూరు మండలం లోని ఆటో డ్రైవర్లను పోలీస్ స్టేషన్ కి పిలిచి ఎస్సై వెంకన్న తో కలిసి ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటో నడిపే ప్రతి ఒక్కరు విధిగా డ్రైవింగ్ లైసెన్స్, ప్రమాద బీమా కలిగి ఉండాలన్నారు. రోడ్డుపై ఎక్కడ పడితే అక్కడ రోడ్డుపై ఆటోలు అఫి ప్రయాణికులకు ఇబ్బంది కలిగించవద్దాన్నారు. పరిమితికి మించి ప్రయాణికులను ఆటోలో ఎక్కించవద్దాన్నారు. కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

1

నల్లగొండ

ఆదివారం | ఆగస్టు 18 2024 | www.navatelangana.com

ముచ్చర్ల సోదరులకు రాష్ట్రస్థాయి అవార్డు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టర్



నల్లగొండ జిల్లా కేంద్రానికి చెందిన సీనియర్ ఫొటో జర్నలిస్టులు ముచ్చర్ల విజయ్ కుమార్, శ్రీనివాస్ కు రాష్ట్రస్థాయి అవార్డు దక్కింది. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సమాచార శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయిఫోటోగ్రఫీ పోటీల్లో గెలుపొంది అవార్డులు అందుకోనున్నారు. నల్గొండ ఆంధ్రజ్యోతి సీనియర్ స్టాఫ్ ఫొటోగ్రాఫర్ ముచ్చర్ల విజయ్, హన్స్ ఇండియా ఫొటోగ్రాఫర్ ముచ్చర్ల శ్రీనివాస్ లు హైదరాబాద్ గ్రీన్ పార్క్ హెూటల్‌లో ఈనెల 19న సమాచార శాఖ మంత్రి చేతుల మీదుగా అవార్డులను, నగదు పరితోషికాన్ని అందుకోనున్నారు

తిప్పర్తి చౌరస్తాను అందంగా తీర్చిదిద్దుతా

- పార్కును ఏర్పాటు చేసి అంబేద్కర్ విగ్రహాన్ని పెడతం
- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

తిప్పర్తి మండల చౌరస్తాను ఆర్అండ్‌బి నిధుల ద్వారా అభివృద్ధి చేసి అందంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. శనివారం ఆయన తిప్పర్తి మండల కేంద్రంలోని చౌరస్తాను 10 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసే పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ తిప్పర్తి మండల కేంద్రంలోని చౌరస్తా అభివృద్ధిలో భాగంగా మంచి వాతావరణం కల్పించడంతో పాటు, అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.అంతేకాక ఫౌంటెన్ తో పాటు, చౌరస్తా చుట్టు ఇప్పటివరకు చిరు వ్యాపారాలు నిర్వహించుకునే వారికి శిల్పకళా వేదికలో మాదిరిగా షాపులు నిర్మించి ఇస్తామని తెలిపారు. ఇందుకుగాను చౌరస్తా అభివృద్ధి పనులకు ఇదివరకే టెండర్లను పిలవడం జరిగిందని, ఆదివారం నుండి పనులు ప్రారంభం చేయాలని అధికారులను ఆదేశించారు. దసరా లోపు చౌరస్తా అభివృద్ధి పనులను పూర్తి చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించుకునే ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.

నేటి నుండి చెరువులు నింపే కార్యక్రమం

నాగార్జునసాగర్ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ కాలువలకు నీటి విడుదల పై మంత్రి మాట్లాడుతూ, డి- 37 తో పాటు, 39,40,41 డిస్ట్రిబ్యూటరీల ద్వారా ఆదివారం నుండి అన్ని చెరువుల నింపే కార్యక్రమాన్ని చేపెట్టనున్నట్లు తెలిపారు. అందువల్ల రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. పోలీసు, ఇరిగేషన్, రెవెన్యూ తదితర శాఖల అధికారులను ఏర్పాటుచేసి డిస్ట్రిబ్యూటరీల ద్వారా జాగ్రత్తగా నీటిని కిందికి వదలడం, చెరువులను నింపడం చేస్తున్నామని తెలిపారు. కాలువలలో పేరుకుపోయిన పూడికను, అదేవిధంగా చెత్తను తొలగించేందుకు ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా 15 రోజులుగా 13 మిషన్లను ఏర్పాటు చేసి వాటిని తొలగిస్తున్నట్లు చెప్పారు. ప్రత్యేక చొరవ తీసుకుని చెరువులన్నింటి నింపేలా చూడాలని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ను కోరారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు రఘువీర్, జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, నాగార్జునసాగర్ శాసనసభ్యులు జైవీర్, నల్గొండ ఆర్డీవో రవి,ఆర్ అండ్ బి ఎస్ఈ, నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి రామి రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

తీజ్ పండుగ సంస్కృతీ,సాంప్రదాయాలకు నిదర్శనం

- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

తొలకరి ముందు ఎంతో సంతోషంతో ఘనంగా గిరిజనులు తీజ్ పండుగ నిర్వహించుకోవడం సంస్కృతి సంప్రదాయాలకు నిదర్శనమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ సెంటర్లో గిరిజన సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన తేజ్ పండుగకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తీజ్ పండుగ అంటే రైతుల పండుగని, అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆశిస్తూ చేసుకునే పండుగ తీజ్ అన్నారు. తిజ్ పండుగ సందర్భంగా ఆయన రైతులకు, ప్రత్యేకించి లంబాడా గిరిజనులకు శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, రాష్ట్ర రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తీజ్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మంత్రి కోమటిరెడ్డి మాట్లాడారు. ఇందిరాగాంధీ ప్రధానమంత్రిగా ఉన్నప్పటి నుండి లంబాడ గిరిజనులకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందని, అదే రీతిలో తమ ప్రజా ప్రభుత్వం సైతం గిరిజనులకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, గిరిజన ప్రాంతాలలో వ్యవసాయం చేసుకునే రైతులకు సైతం తాము ఇటీవల రుణమాఫీని అమలు చేయడం జరిగిందని అన్నారు. గిరిజనులకు ఇందిరమ్మ ఇండ్లను ఇస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు రఘువీర్, జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

సాగర్ జలాశయానికి కొనసాగుతున్న వరద

- 2 క్రస్ట్‌గేట్ల ద్వారా కొనసాగుతున్న నీటివిడుదల
- శ్రీశైలం జలాశయం నుండి 69,884 క్యూసెక్కుల ఇన్ ఫ్లో



నవతెలంగాణ-నాగార్జునసాగర్

ఎగువ శ్రీశైలం నుండి నాగార్జునసాగర్ జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతుండటంతో డ్యామ్ ఎస్ఎస్పి అధికారులు 2 క్రస్ట్ గేట్లను 7 అడుగుల మేర ఎత్తి 22,400 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.శ్రీశైలం జలాశయం నుండి సాగర్ జలాశయానికి 69,884 క్యూసెక్కుల వరద కొనసాగుతుంది.శనివారం ఉదయం 4గేట్ల ద్వారా కొనసాగిన నీటి విడుదల వరద ప్రవాహం తగ్గుముఖం పట్టడంతో మధ్యాహ్నం రెండు గేట్లను మూసి వేసి 2 గేట్ల ద్వారా నీటి విడుదలను కొనసాగిస్తున్నారు.సాగర్ జలాశయానికి వచ్చిన నీటిని వచ్చినట్లు దిగువకు విడుదల చేస్తున్నారు. దీనితో నాగార్జునసాగర్ డ్యామ్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకు కాగా ప్రస్తుతం 590 అడుగులవద్ద నీరు నిల్వవుంది.డ్యామ్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312 టీఎంసీలు కాగా ప్రస్తుతానికి 312.0450 టీఎంసీల నీరు నిల్వ ఉంది.జలవిద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 29,191 క్యూసెక్కుల నీటిని,కుడి కాలువ ద్వారా 8375 క్యూసెక్కుల నీటిని,ఎడమ కాల్వద్వారా 7518 క్యూసెక్కుల నీటిని,ఎస్.ఎల్.బి.సి ద్వారా 1800 క్యూసెక్కుల నీటిని,లోలేవల్ కెనాల్ ద్వారా 600క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. రిజర్వాయర్ నుండి మొత్తం 69,884 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

సెంట్రల్ యాక్ట్ ద్వారానే ఆకృత్యాలకు అడ్డుకట్ట

- ఐఎంఏ రాష్ట్ర నాయకులు డాక్టర్ పుల్లారావు



నల్లగొండకలెక్టరేట్



మిర్యాలగూడ



దేవరకొండ

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

రక్షించే వారిని రక్షించండి (సేవ్ ద సేవియర్స్), ట్రైనీ డాక్టర్ పై లైంగికదాడి చేసి హత్యకు పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని ఐఎంఏ రాష్ట్ర నాయకులు డాక్టర్ పుల్లారావు డిమాండ్ చేశారు. ట్రైన్ డాక్టర్ హత్యను నిరసిస్తూ దేశవ్యాప్త నిరసనలో భాగంగా శనివారం నల్లగొండ జిల్లా కేంద్ర ప్రభుత్వ ప్రయివేటు ఆస్పత్రుల ఓపీలను నిలిపివేశారు. ఐఎంఏ నీలగిరి బ్రాంచ్, జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్,మెడికల్ స్టూడెంట్స్ నెట్వర్క్, జూనియర్ డాక్టర్స్ నెట్వర్క్, ఆధ్వర్యంలో గవర్నమెంట్ హాస్పటల్ మెడికల్ కళాశాల నుండి బస్టాండ్ మీదుగా క్లాక్ టవర్ కు చేరి అక్కడ రాస్తారోకో చేశారు. అనంతరం ఐఎంఏ భవనంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వైద్యులకు కావలసిన రక్షణను ఏర్పాటు చేయాలన్నారు. ఆస్పత్రిని సేఫ్ జోన్ గ తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. సెంట్రల్ యాక్ట్ తీసుకువచ్చి దోషులను శిక్షించాలని, అప్పుడే ఇలాంటి ఆకృత్యాలకు అడ్డుకట్ట పడుతుందని అన్నారు. ఈ మీడియా సమావేశంలో డాక్టర్ దైవాధీనం, డాక్టర్ వెంకట్ రెడ్డి,డాక్టర్ పద్మ, డాక్టర్ శ్రీకాంత్ వర్మ, డాక్టర్ రమేష్, డాక్టర్ సమద్, డాక్టర్ నగేష్, డాక్టర్ విజయ్, డాక్టర్ అనిల్, డాక్టర్ విజయ్ కుమార్ రెడ్డి, డాక్టర్ లీలావతి,డాక్టర్ విశ్వ జ్యోతి, నరేష్ డాక్టర్, డాక్టర్ హర్షిత, డాక్టర్ శ్రీజ, డాక్టర్ అశ్లేషవల్లి, డాక్టర్ దత్త నరేష్ గగన్ తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : కలకత్తా నగరంలో మహిళా డాక్టర్ పై జరిగిన దారుణ హత్య, లైంగికదాడికి నిరసనగా జాతీయ ఐఎంఏ పిలుపుమేరకు శనివారం పట్టణంలో అన్ని ప్రైవేట్ ఆస్పత్రులలో ఓపి సేవలు బంద్ చేసి మిర్యాలగూడ ఐఎంఏ అసోసియేషన్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ఆర్డీఓ జి శ్రీనివాస్ రావుకు వినతిపత్రం సమర్పించారు. స్థానిక జ్యోతి హాస్పిటల్ నుండి ర్యాలీగా డాక్టర్లు, వైద్యసిబ్బంది, నర్సింగ్ విద్యార్థినిలు ర్యాలీగా చర్చి బజార్, సాగర్ రోడ్డు, ఆర్టీసి బస్సు స్టాండ్, రాజీవ్ చౌక్, కలాల్వాడ గుండా రెవిన్యూ డివిజన్ కార్యాలయానికి చేరుకున్నారు. వి వాంట్ జస్టిస్, నిందితులను కఠినంగా శిక్షించాలని ర్యాలిలో నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఐఎంఎ అధ్యక్షులు అధ్యక్షులు డాక్టర్ ఎం.జీవనజ్యోతి మాట్లాడుతూ ఈ నెల 9న మెడికల్ పిజి రెండో సంవత్సరం చదువుతున్న మహిళా డాక్టర్ పై లైంగికదాడి, హత్య ఒక మహిళపై జరిగిన దాడిలా, మానవత్వంపై జరిగిన అమానుష దాడిలా భావిస్తున్నామన్నారు. నిందితులను కఠినంగా శిక్షించాల్సిన అవసరముందని ఆమె కోరారు. ర్యాలీలో డాక్టర్లు మువ్వా రామారావు, జె. రాజు, శేఖర్ రెడ్డి, శ్రీనివాసరాజు, ఇంటూరి శ్రీనివాస్ రెడ్డి, అశోక్ రెడ్డి, బాలాజీనాయక్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు జి. మాధవి, కార్యదర్శి జానిబేగం, కెమిస్టు డ్రగ్గిస్ట్ అసోసియేషన్ నాయకులు పి.గురుమూర్తి, గోవర్ధన్, ముస్లిం విద్యావంతుల వేదిక అధ్యక్షుడు మౌజంహుస్సేన్, పౌర వేదిక అధ్యక్షుడు బి. రామయ్య, జనవిజ్ఞాన వేదిక నాయకులు కొండల్ రెడ్డి, టీడబ్లుజెఏఫ్ నాయకులు ఖాజాహమీదుద్దిన్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు

దేవరకొండ : కలకత్తాలో మహిళా డాక్టర్ దారుణ హత్యను నిరసిస్తూ శనివారం దేవరకొండ ఐఎంఏ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ర్యాలీ నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నుంచి బస్టాండ్ లోని అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి మానవహారం చేపట్టారు. డాక్టర్ పై అత్యాచారం హత్య సంఘటన కు నిరసనగా దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ ప్రైవేటు వైద్యులు 24 గంటలు ఓపి బంద్ చేసి నిరసన తెలియజేశారు. నిరసన ర్యాలీకి ఎమ్మార్పీఎస్ మద్దతు ఇచ్చి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ వేణుధర్ రెడ్డి, వైద్యులు రవి, కృష్ణ, శాంతి స్వరూప, రేణు నాయక్ ,స్వప్న మంత నాయక్, రంజిత్ కుమార్, శంకర్ నాయక్, వేణుగోపాల్, మస్తాన్ అలీ, బాబురావు ఎమ్మార్పీఎస్ నాయకులు కంబాలపల్లి వెంకటయ్య సహదేవ్ తదితరులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : కోల్కత్తాలో ట్రైనీ డాక్టర్ పై అతి దారుణంగా అత్యాచారం చేసి హత్య చేసినటువంటి నిందితులను కఠినంగా శిక్షించాలని డాక్టర్ ఉషారాణి అన్నారు. కోల్కత్తాలో డాక్టర్ పై జరిగిన ఘటనకు వ్యతిరేకంగా ఖండిస్తూ శనివారం ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం సిబ్బందితో కలిసి కొద్దిసేపు విధులకు హాజరు కాకుండా కొండమల్లేపల్లి రహదారిపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్యురాలిని దాడి చేసి హత్య చేసినటువంటి నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యకమంలో డాక్టర్ శివ, సిబ్బంది అంజి హరీష్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కొండమల్లేపల్లి

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి తక్షణమే రాజీనామా చేయాలి



మిర్యాలగూడ

నవతెలంగాణ-మిర్యాలగూడ

కలకత్తాలో ట్రైనీ డాక్టర్ హత్యకు బాధ్యతగా వహిస్తూ పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి తక్షణమే రాజీనామా చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ డిమాండ్ చేశారు. శనివారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహం వద్ద కండ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హత్యకు గురైన ట్రైనింగ్ డాక్టర్ కుటుంబాన్ని అక్కడి ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కలకత్తాలో ట్రైనీ డాక్టర్ ని లైంగికదాడి చేసి హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి కుర్ర సైదా నాయక్ డివైఎఫ్ఐ టౌన్ కార్యదర్శి వదూద్ ఎస్ఎఫ్ఐ టౌన్ కార్యదర్శి నుమాన్ దామరచర్ల మండల కార్యదర్శి ధీరావత్ వీరన్న నాయక్, శ్రీకాంత్ ,అనిల్ , సమీర్ ఉపేందర్ కళ్యాణి, కావ్య, కవిత, సంధ్య, మౌనిక తదితరులు పాల్గొన్నారు.



మిర్యాలగూడ

ఐద్వా ఆధ్వర్యంలో కోవొత్తులతో నిరసన

కోలకత్తా. వైద్య విద్యార్థి ట్రైనీ డాక్టర్ మౌమిత . దెబనాథ్ ను. లైంగికదాడి చేసిన వ్యక్తులపై కఠిన చర్య తీసుకోవాలని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా, యుటిఎఫ్. ఆధ్వర్యంలో శనివారం కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విద్యార్థి పై అత్యాచారం చేసిన హత్య చేశారని అలాంటి నీచులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు వైద్య విద్యార్థిని కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో టి ఎస్ యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు నాగమణి ఐద్వా నాయకులు గాదె పద్మ, గోవర్ధనా, ఊర్మిల,



చిట్యాల

కరిమునిస్సా పులమ్మ, తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల : బెంగాల్ రాష్ట్రంలోని కలకత్తా పట్టణంలో వైద్యురాలిపై జరిగిన సామూహిక అత్యాచారం చేసిన నిందితులపై సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ డిమాండ్ చేశారు. చిట్యాల మండల కేంద్రంలో శనివారం రాత్రి కొవ్వొత్తులతో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ట్రైనీ డాక్టర్ పై జరిగిన హత్యను బెంగాల్ ప్రభుత్వం విస్మరించడం, తృణమూల్ కాంగ్రెస్ కార్యకర్తలు చేసే అరాచకాన్ని నిలువరించకపోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. మమతా బెనర్జీ ప్రభుత్వం ఈ విషయంపై సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ,ఈ కార్యక్రమంలో మహిళా సంఘం పట్టణ నాయకురాలు బొలుగురి రాధిక, జిట్ట రమాదేవి ,మనీషా, ఇందిరా, ప్రియాంక ,లక్ష్మి ,యాదమ్మ, అలివేలు ,ప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు.

డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన



నల్లగొండకలెక్టరేట్

నల్లగొండకలెక్టరేట్ : మహిళ డాక్టర్ ను అమానుషంగా లైంగికదాడి చేసి చంపేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ బస్టాండ్ సమీపంలోని సుభాష్ విగ్రహం వద్ద డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ మాట్లాడుతూ దేశంలో ప్రతిరోజు ఆడపిల్లలపై లైంగికదాడులు జరుగుతున్నాయన్నారు. వాటిని అరికట్టడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవడంలో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నాయన్నారు. నిర్లక్ష్యం వీడకపోతే ఇవి ఇంకా పెరిగి అరాచకత్వం మారే ప్రమాదం ఉన్నదని, డాక్టర్ పై జరిగిన లైంగికదాడి హత్య ఒకరే చేశారని నమ్మించి ఒక వ్యక్తిని అరెస్టు చేసి చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. బెంగాల్లో మహిళా ముఖ్యమంత్రి అధికారంలో నుండి మహిళలకు రక్షణ కల్పించడం లేదన్నారు. వెంటనే మహిళలకు రక్షణ కల్పించలేని బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ రాజీనామా చేయాలన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు కార్లపూడి రాము, సురవరం శివ, యువరాజ్, నవీన్, శ్రీకాంత్ హనుమంతు, శ్రీనివాస్, జానీ, నరేష్ ,శంకర్, అనిల్, రవి, కార్తీక్ ,నరసింహ, తేజ పాల్గొన్నారు.

డీసీసీబీచైర్మెన్‌ను కలిసిన నేతలు



నవతెలంగాణ-చిట్యాల

డీసీసీబీచైర్మెన్ కుంభం శ్రీనివాస్ రెడ్డిని శనివారం నల్లగొండలోని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పూలబొకేతో ఘనంగా సన్మానించిన డీసీసీబీ వైస్ చైర్మన్ ఏసి రెడ్డి దయాకర్ రెడ్డి, గుండ్రంపల్లి పిఎసిఎస్ డైరెక్టర్ దోర్నాల రామచంద్రయ్య, ఈ సందర్భంగా రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ,మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

మా వాటా మాకు కావాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ



చట్టసభల్లో బీసీలకు 42%,ఇతర ఎస్సీ, ఎస్టీ,మైనారిటీలకు ఆయా జనాభా దామాషా ప్రకారం సీట్లు కేటాయించాలని బీసీ జేఏసీ కన్వీనర్ మారం శ్రీనివాస్ కోరారు.శనివారం స్థానిక అమరవీరుల స్తూపం వద్ద బీసీ సంఘం నాయకులు జూలూరి గౌరీ శంకర్ రాసిన మా వాటా మాకే పుస్తకాన్ని బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఆవిష్కరించి మాట్లాడారు. జనాభా దామాషా ప్రకారం సీట్లు కేటాయించకపోవడంతో బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు.రానున్న ఎన్నికలలోను బీసీలకు పెంచి చట్టసభలో అవకాశం కల్పించాలని కోరారు. జనాభా దామాషా ప్రకారం అన్ని వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించాలంటే న్యాయ బద్దంగా జనాభా దామాషాను అమలు పరచాలని సూచించారు.కార్యక్రమంలో బంజారా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మాలోత్ దశరథ్ నాయక్,శిరసాల శీనయ్యబీసీ జేఏసీ కో కన్వీనర్ దాసరాజు జయరాజు, ఎలిగంటి తిరుపతయ్య,సత్యనారాయణరెడ్డి, నరసింహరావ్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులు ప్రతిభ కనబరిచినప్పుడే గుర్తింపు

నవతెలంగాణ- కొండమల్లేపల్లి

విద్యార్థులు ప్రతిభ కనబరిచినప్పుడే వారికి సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని కొండమల్లేపల్లి మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డిలు అన్నారు. ఈనెల 14వ తేదీన మిషన్ పరివర్తన కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాల నిర్మూలనపై జిల్లాలో నిర్వహించినటువంటి విద్యార్థుల ఉపన్యాస పోటీలలో కొండమల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందినటువంటి పదవ తరగతి విద్యార్థిని బొడ్డుపల్లి స్పందన జిల్లా ప్రథమ స్థానంలో ప్రతిభ కనబరచడంతో శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వెళ్లి బొడ్డుపల్లి స్పందనకు ప్రశంసా పత్రాన్ని అందించి విద్యార్థినిని అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కూడా చదివే లక్ష్యంగా ఎంచుకొని చదివి వారిలో దాగి ఉన్నటువంటి సృజనాత్మకతను వెలికి తీయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఊటుకూరి వేమన్ రెడ్డి, జడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగేందర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్. నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ గంధం సురేష్, ఎలిమినేటి సాయి, మంగ్యా నాయక్, కొడిదాల వెంకటయ్య ఉపాధ్యాయులు కొలిశెట్టి శ్రీధర్, కట్టబోయిన శ్రీనివాస్, జనార్దన్ రెడ్డి, శోభారాణి, స్వాతి, సువర్ణ, గణేష్, అనురాధ, సుధాకర్ తదితర ఉపాధ్యాయులు విద్యార్థుల అభినందించారు.

గంజాయి , డ్రగ్స్ రహిత జిల్లా కోసం కృషి

- నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి



నవతెలంగాణ- నార్కట్‌పల్లి

గంజాయి , డ్రగ్స్ రహిత జిల్లా కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని నల్లగొండ డీఎస్పీ కే.శివరాం రెడ్డి అన్నారు విపంచి ఫౌండేషన్ తెలంగాణ, నల్గొండ జిల్లా పోలీస్ శాఖ సంయుక్తంగా శనివారం మండల పరిధిలోని చెరువు గట్టు వద్ద గల సాంఘిక సంక్షేమ పాఠశాల , కళాశాల లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో డిఎస్పి కే శివరాం రెడ్డి మాట్లాడుతూ గంజాయి , డ్రగ్స్ అక్రమ వినియోగం , అక్రమ రవాణాపై నషా ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా గంజాయి, డ్రగ్స్ రహిత నల్గొండ జిల్లా కోసం అందరూ కృషి చేయాలని, గంజాయి, డ్రగ్స్ అమ్మే వారిని, వినియోగించే వారి సమాచారం పోలీస్ శాఖకు అందించాలని, మిషన్ పరివర్తన గురించి తెలియజేశారు విపంచి ఫౌండేషన్ చైర్మన్ అనుముల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గాదే వినోదరెడ్డి ప్రముఖ వైద్యులు తోట నరసింహాచారి అనంతుడు ఫౌండేషన్ చైర్మన్ మోత్కూరు శ్రీనివాస్ నార్కట్ ఎస్సై డి క్రాంతి కుమార్ విపంచి ఫౌండేషన్ కోఆర్డినేటర్ బూరుగు గోపికృష్ణ కళాశాల ప్రిన్సిపల్ మధుకర్ అధ్యాపకులు తుల నగేష్ , అధ్యాపక బృందం పాల్గొన్నారు అనంతరం విద్యార్థుల చేత మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు విపంచి ఫౌండేషన్ వారు రూపొందించిన డ్రగ్స్ రహిత తెలంగాణకు సంబంధించిన పోస్టర్స్ ను డి ఎస్ పి కే. శివరాం రెడ్డి ఆవిష్కరించారు.

ఆర్యవైశ్యులు సమాజ సేవలో ముందుండాలి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

ఆర్యవైశ్యులు వృత్తి తో పాటు సమాజసేవలో ముందుండాలని దేవరకొండ మున్సిపల్ చైర్మెన్ అలంపల్లి నరసింహ అన్నారు. శనివారం కన్యకా పరమేశ్వరి దేవాలయం నందు నిర్వమించిన ఆర్యవైశ్యుల సంఘం మండల నూతన కమిటీ సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైనటువంటి ఆర్యవైశ్యుల సంఘం మండల అధ్యక్షులు సముద్రాల ధనయ్య, ప్రధాన కార్యదర్శి దాచేపల్లి నరేందర్, కోశాధికారి కర్నాటి శ్రీనివాసలను శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో నీలం లక్ష్మయ్య, రాచమల్ల నరసింహ, ఊరే జనార్ధన్, గౌరు వెంకటేశ్వర్లు, చందా ధనంజయ, రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షుడు సముద్రాల వెంకన్న, కిరాణం అసోసియేషన్ అధ్యక్షులు సముద్రాల కిరణ్ తో పాటు ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
2
ఆదివారం | ఆగస్టు 18, 2024 | www.navatelangana.com

ఉత్తమ సేవలకు ప్రశంసలు

- అవార్డులు అందుకున్న రెవెన్యూ అధికారులు



నవతెలంగాణ-సూర్యాపేట

విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన అధికారులు, ఉద్యోగులకు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అవార్డులు ప్రకటించారు.కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, యస్పీ సన్ ప్రీత్ సింగ్,అదనపు కలెక్టర్ బి యస్ లత ల చేతులు మీదుగా రెవెన్యూ అధికారులు అవార్డులు, ప్రశంసా పత్రాలను అందుకున్నారు. ఇందులో సూర్యాపేట ఆర్‌డిఓ ఆర్ వేణుమాధవ్,తహశీల్దార్ పి శ్యాంసుందర్ రెడ్డి, ఉప తహశీల్దార్ యండి రుక్నోద్దీన్, మండల గిర్దవారి కె శ్రీధర్ లు అవార్డులు అందుకున్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ ఉద్యోగులు, సిబ్బంది వీరికి శుభాకాంక్షలు తెలియజేశారు.

మునగాల ఏఓగా బుంగా రాజు



నవతెలంగాణ-మునగాల

మండల నూతన వ్యవసాయ అధికారిగా బుంగా రాజు శనివారం బాధ్యతలు స్వీకరించారు. కోదాడ డివిజన్ సాంకేతిక వ్యవసాయ అధికారిగా పనిచేసిన రాజు సాధారణ బదిలీల్లో భాగంగా మునగాల కు వచ్చారు. గతంలో ఇక్కడ పని చేసిన బి.అనిల్‌కుమార్ పెన్‌పహాడ్ మండల వ్యవసాయ అధికారిగా బదిలీపై వెళ్లారు.ఇంకా మునగాల క్లస్టర్ నూతన వ్యవసాయ విస్తరణఅధికారిగా మాచర్ల రమ్య తేజ బాధ్యతలు స్వీకరించారు.ఈమె ఇప్పటివరకు నాగారం మండలం ఫణిగిరి క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిగా పనిచేశారు.ఆకుపాముల క్లస్టర్ నూతన వ్యవసాయ విస్తరణ అధికారిగా మెడిశెట్టి ఉషశ్రీ బాధ్యతలు స్వీకరించారు.ఈమె మోతే మండలం మామిళ్లగూడెం క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిగా పని చేశారు.

బిక్కీ పుల్లయ్య పోరాట చరిత్ర స్ఫూర్తి దాయకం



- నీతికి నిజాయితీకి నిలువెత్తు నిదర్శనంఆయన జీవితం
- సంతాప సభలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-నూతనకల్

బిక్కి పుల్లయ్య జీవిత పోరాట చరిత్ర స్ఫూర్తిదాయకమని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ శాసనసభ్యులుజూలకంటి రంగారెడ్డి అన్నారు.శనివారం మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కందాల శంకర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన బిక్కి పుల్లయ్య సంతాప సభ లో జూలకంటి మాటల్లాడుతూ అనేక పోరాటాలకు త్యాగాలకు నిలయమైన ఈ గ్రామంలో సామాన్య గీత కార్మిక కుటుంబంలో పుట్టిన అతను జీవితాంతం నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేసిన గొప్ప నేత అని అన్నారు.చదువు లేకున్నాపార్టీ నిర్ణయాలను,విధానాలనుతూచా తప్పకుండాఅమలు చేశారని అన్నారు.ఎన్ని నిర్బంధాలు, ఆటంకాలు వచ్చిన నికార్సైన కమ్యూనిస్టుగా జీవించారన్నారు. శత్రువుల దాడులను ఎదుర్కొని గ్రామంలో ఎర్ర జెండాను నిలబెట్టడంలో అతని ప్రముఖ పాత్ర పోషించారనిగుర్తు చేశారు.పార్టీలో చీలికలు వచ్చినప్పుడు సైతం సిపిఎం వైపు నిలిచి పార్టీని కంటికి రెప్పలా కాపాడినత్యాగశీలి అని అన్నారు. వృద్ధాప్యంలోనూ చురుకుగా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటూవారి కుటుంబాన్నికుమారులను, బిడ్డలను, అల్లులను ఉద్యమానికి అంకితం చేశారని అన్నారు. నీతి, నిజాయితీగా పనిచేస్తూగ్రామంలో వచ్చిన ప్రజా సమస్యలను నిక్కచ్చిగా మాట్లాడివాటిని సామరస్యంగా పరిష్కరించడంలో అతని కృషి మరువలేనిదన్నారు. ఎన్నో ప్రలోభాలకు గురై



పార్టీలు మారుతున్న ఈ రోజుల్లోతాను నమ్మిన సిద్ధాంతానికి నిలబడి కడదాకా కమ్యూనిస్టు యోధుడుగా నిలబడి ఆ గ్రామ ప్రజల మనసులను చురగున్న మంచి వ్యక్తిత్వం కలిగిన మహనీయుడు అని పేర్కొన్నారు



.ఆయన ఆశయ సాధన కోసం నేటి యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని ఎర్ర జెండా వారసత్వాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు.ఈ సంతాప సభలో కళాకారులు పాడిన విప్లవ గేయాలు ప్రజలను విశేషంగా కట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మది వెంకటేశ్వర్లు,కొలిశెట్టియాదగిరిరావు, మట్టి పెళ్లి సైదులు, కోట గోపి, జిల్లా కమిటీ సభ్యులుపులుసు సత్యం, బుర్ర శ్రీనివాస్, వేల్పుల వెంకన్న, దండ వెంకటరెడ్డి, వీరబోయిన రవి, చిన్నపంగా నరసయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులుబి. రాంబాబు, మండల కమిటీ సభ్యులు బొజ్జ శ్రీనివాస్ గజ్జలశ్రీనివాస్, సామ సురేందర్ రెడ్డి ,అల్లిపురం సంజీవరెడ్డి, బత్తుల సుధాకర్, తొట్ల అచ్చయ్య కందాల కృష్ణారెడ్డి కూసు సైదులు తోట్ల లింగయ్య అంజపెళ్లి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

మహిళా డాక్టర్ హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి



నవతెలంగాణ-సూర్యాపేట

కలకత్తాలో మహిళా డాక్టర్ పై సభ్య సమాజం తలదించుకునేలా అత్యాచారానికి పాల్పడి దారుణ హత్య కు ఒడిగట్టిన దోషులను కఠినంగా శిక్షించాలని ఐఎంఏ అధ్యక్షులు ఆనంద్ దాంగ్డే, ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్ లు డిమాండ్ చేశారు. మహిళా డాక్టర్ పైఅత్యాచారం, హత్య ఘటనను నిరసిస్తూ శనివారం జిల్లా కేంద్రంలో జూనియర్ డాక్టర్ లు, మెడికోలు గళమెత్తారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాణాలను రక్షించే వైద్యులను రక్షించాలని, డాక్టర్ లకు రక్షణ కల్పించాలని కోరారు. వైద్యులు పనిచేసే ఆసుపత్రుల వద్ద రక్షణ కల్పించాలని అన్నారు. మహిళలపై అత్యాచారాలు ఆపండి అంటూ నినాదాలు చేస్తూ ప్ల కార్డులు ప్రదర్శిస్తూ నిరసన వ్యక్తం చేశారు. మహిళల పై జరుగుతున్న అత్యాచారాలపై పౌర సమాజం స్పందించాలని, మౌనంగా ఉంటే మరిన్ని దారుణాలు జరుగుతాయని మహిళా వైద్యులు పేర్కొన్నారు. మెడికల్ కాలేజ్ ల సంఖ్య పెంచడం కాదని, రక్షణ పెంచాలని వారు కోరారు. పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ స్థానిక మెడికల్ కళాశాల నుంచి ఇండియన్ మెడికల్ అసోసియేషన్, ప్రభుత్వ వైద్యుల సంఘం, తెలంగాణ జూనియర్ డాక్టర్ల సంఘం, జూనియర్ డాక్టర్ల ఆధ్వర్యంలో కోర్టు చౌరస్తా వద్ద మానవహారం నిర్వహించారు.అనంతరం కోర్టు చౌరస్తా మీదుగా కొత్త బస్టాండ్ వరకు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైద్యులు డాక్టర్ ఊర రామ్మూర్తి, దండ మురళీధర్ రెడ్డి, ప్రభుత్వ వైద్యులు గిరిధర్ నాయక్, ప్రభుత్వ వైద్య సంఘం నాయకులు, తెలంగాణ జూనియర్ డాక్టర్ల సంఘం, జూనియర్ డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ వ్యవసాయ అధికారిగా అనిల్‌కుమార్

నవతెలంగాణ-పెన్‌పహాడ్

పెన్‌పహాడ్ మండల నూతన వ్యవసాయ అధికారిగా బి.అనిల్‌కుమార్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. కాగా మునగాల మండల వ్యవసాయఅధికారిగా విధులు నిర్వహిస్తున్న అనిల్‌కుమార్ సాధారణ బదిలీల్లో మండల వ్యవసాయ అధికారిగా విచ్చేశారు. మండల వ్యవసాయ అధికారిగా విధులు నిర్వహించిన కృష్ణసందీప్ బదిలీపై సూర్యాపేట మండలానికి వెళ్లారు.

బాలికలు లక్ష్యంతో చదవాలి

- జీవితంలో మంచి స్థాయికి చేరుకోవాలి
- సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్, ఎస్పి



నవతెలంగాణ-సూర్యాపేట

విద్యార్థునిలు జీవితంలో అత్యున్నత స్థాయికి చేరి జీవితంలో మంచి సక్సెస్ కోసం లక్ష్యం ఎంచుకుని ప్రణాళికతో చదువుకోవాలని యస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆకాంక్షించారు. భేటీబచావో-భేటీపడావో కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినిలతో కలిసి ఆయన మొక్కలు నాటి మాట్లాడారు.తోటి వారికి ఆదర్శం కావాలని తల్లిదండ్రుల కళను సాకారం చేయాలని గురువులకు పేరు తేవాలని కోరారు. బాలికల అభ్యున్నతికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు. బాల బాలికల రక్షణలో జిల్లా సంక్షేమ, శిశు సంక్షేమ శాఖ అధికారులు కృషి చేయాలని కోరారు. బాలికలతో మొక్కలు నాటిన అనంతరం విద్యార్థినులు ఎస్పీ, పోలీసు సిబ్బందికి రాఖీ కట్టారు. మిఠాయిలు పంచి బాలికలకు ఎస్పీ రాఖీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్మడ్ అదనపు ఎస్పీ జానార్ధన్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి నర్సింహారావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వీర రాఘవులు,ఆర్ఐ నారాయణ రాజు, చైల్డ్ వెల్ఫేర్ అధికారి కిరణ్మయి, కోఆర్డినేటర్ చైతన్య, రేవతి, వినోద్, తేజస్విని, జెడ్పి పాఠశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

ట్రైనీ డాక్టర్‌పై లైంగికదాడి, హత్య చేసిన నిందితులను శిక్షించాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

కలకత్తాలో ట్రైన్ డాక్టర్ పై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఈఎస్ఐ ఆసుపత్రి సిబ్బంది శనివారం నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఈఎస్ఐ ఆస్పత్రి ఇన్‌చార్జి మెడికల్ ఆఫీసర్ నాగేంద్రరావు మాట్లాడుతూ ఈఎస్ఐ హాస్పిటల్ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన తెలియజేసినట్లు తెలిపారు. ప్రజల ఆరోగ్యాలను పరిరక్షించే వైద్య సిబ్బందిపై ఇలాంటి దారుణాలు పాల్పడుతున్న దుండగులను కఠినంగా శిక్షించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ శివశంకర్,ఫార్మసిస్టులు కరుణ ఆసిఫ్ స్రవంతి, ల్యాబ్ టెక్నీషియన్ శ్యామ్ కుమార్, సిబ్బంది శాంతకుమారి, సీతాదేవి, మౌనిక, జ్యోతి,



భూపాల్, సునీత, వినేత, సైదమ్మ, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

కోదాడరూరల్ : దాడుల నుండి డాక్టర్లకు పాలకవర్గాలు రక్షణ కల్పించాలని కోదాడ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పలువురు వైద్యులు డిమాండ్ చేశారు. పట్టణంలో కలకత్తాలో మహిళా డాక్టర్ పై జరిగిన దారుణ సంఘటనకు నిరసనగా పట్టణంలో ప్రధాన రహదారిపై భారీ ర్యాలీ నిర్వహించారు. మహిళా డాక్టర్ పై జరిగిన దారుణ సంఘటనకు బాధ్యులైన దుండగులను కఠినంగా శిక్షించాలని కాంగ్రెస్ సోషల్ మీడియా సదస్సుకు హాజరైన రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్‌రెడ్డికి, ఎమ్మెల్యే పద్మావతికి, డీఎస్పీ శ్రీధర్‌రెడ్డిలకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్షుడు మద్దినేని లక్ష్మీప్రసాద్, డాక్టర్ అశోక్‌కుమార్, జాస్తి సుబ్బారావు, బీవీఎస్ ప్రసాద్, కొత్తమాస్ జనార్ధన్, దశరథ నాయక్, శ్రీనివాస్‌రెడ్డి, ఎల్ భాస్కరరావు, చంద్రమోహన్, ప్రమీల, కళ్యాణ్ చక్రవర్తి, సిద్ధార్థ రోహిత్, రాజేష్‌రెడ్డి, అభిరామ్, లక్ష్మణ్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బునాదిగాని ధర్మారం కాల్వ పూర్తి కోసం ప్రజా ఉద్యమం

- ఎమ్మెల్యేలు మారినా కాల్వ పనుల్లో పురోగతి లేదు
- బునాదిగాని కాల్వ పనుల పూర్తికి రెండు దశాబ్దాలా ..
- బునాదిగాని కాల్వలో గోదావరి జలాలకు డీపీఆర్ ప్రకటించాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్



నవతెలంగాణ-మోత్కూర్

బునాదిగాని (ధర్మారం కాల్వ) పూర్తి కోసం ప్రజా ఉద్యమం చేపడుతామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ హెచ్చరించారు.శనివారం మోత్కూర్, గుండాల, మండలాల విస్తృతస్థాయి సమావేశం మోత్కూర్‌లోని యూటీఎఫ్ కార్యాలయంలో జిల్లా కమిటీ సభ్యులు బొల్లుయాదగిరి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలప్పుడు వాగ్దానాలే తప్ప, ఎమ్మెల్యే లు ఎందరు మారిన కాల్వ పనుల్లో పురోగతి లేదన్నారు.రెండు దశాబ్దాలు గడుస్తున్నా బునాదిగాని కాల్వ పూర్తి చేయడంలో, పాలకులు విఫలమైనారని విమర్శించారు. గోదావరి జలాలను బునాదిగాని కాల్వ ద్వారా ఇచ్చేందుకు డీపీఆర్‌ను ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పంధించి, బునాదిగాని కాల్వ పూర్తి చేసి, గోదావరి జలాలు అందించే వరకు ప్రజా ఉద్యమాన్ని చేపడ్తామని హెచ్చరించారు. సెప్టెంబర్ లో కలెక్టర్ కార్యాలయం ముందు పెద్దఎత్తున ధర్నానిర్వహించనున్నట్లు తెలిపారు. రైతులు, కార్మికులు, వృత్తిదారులు, అన్నివర్గాల ప్రజలు, సాగునీటి సాధనకోసం జరుగుతున్న ఉద్యమంలో భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు,గుండాల మండల కార్యదర్శి మద్దెపురం రాజు, రైతు సంఘం నాయకులు పైళ్ల యాదిరెడ్డి, టౌన్ కార్యదర్శి కూరపాటి రాములు, దడిపల్లి ప్రభాకర్, మెతుకుఅంజయ్య, పిట్టల చంద్రయ్య పైళ్ల రాంరెడ్డి, కందుకూరి నర్సింహ, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

వైద్యసిబ్బంది పై జరుగుతున్న దాడులను అరికట్టాలి

- తెలంగాణ నర్సింగ్ ఆఫీసర్స్ అసోసియేట్ జిల్లా ప్రధాన కార్యదర్శి

గాజుల నాగరాజు



నవతెలంగాణ-సూర్యాపేట

వైద్యసిబ్బంది పై జరుగుతున్న దాడులను అరికట్టాలనిజిల్లా ప్రధాన కార్యదర్శి గాజుల నాగరాజు అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి నుంచి కల్నల్ సంతోష్ బాబు విగ్రహం నుంచి కొత్త బస్టాండ్ వద్దకు నిరసన ర్యాలి నిర్వహించి మాట్లాడారు. కలకత్తాలో మహిళా డాక్టర్ పై జరిగిన అత్యాచారం దారుణం అన్నారు. ప్రాణాలు రక్షించే వైద్యులను రక్షించాలని డాక్టర్లకు రక్షణ కల్పించాలని నినాదాలు చేశారు. మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను ఆపాలని నినాదాలు చేశారు. ఉత్తరాఖండ్, షాద్గర్ నర్సింగ్ ఆఫీసర్లపై గతంలో జరిగిన దాడులను వైద్య సిబ్బందిని కలిసి వేశాయని ఆవేదన వ్యక్తంచేశారు. ఇలాంటి దాడులు మరెప్పుడు జరగకుండా కఠిన చట్టాలు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొండల్, ట్రెజరరీ శ్రీకాంత్, సుజిత్, స్వప్న ,నర్సింగ్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అల్లం ఉమారాణి మృతికి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నివాళులు



నవతెలంగాణ-హుజూర్‌నగర్

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి, మాజీ నల్లగొండ జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అల్లం ప్రభాకర్‌రెడ్డి సతీమణి అల్లం ఉమారాణి దశదిన సంతాప సభ కౌండిన్య ఫంక్షన్ హాలులో ని ర్వహించారు. కార్యక్రమానికి రాష్ట్ర భారీ నీటపారుదల పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాదఉత్తమ్ కుమార్‌రెడ్డి పాల్గొని ఉమారాణి మృతికి నివాళులర్పించారు.ఆయన వెంట టీపీసీసీ రాష్ట్ర జాయింట్ ఈడుపుగంటి సుబ్బారావు, ఎండి అజీజ్ భాష ,కాంగ్రెస్ పట్టణ కార్యదర్శి తన్నీరు మల్లికార్జునరావు, మునిసిపల్ వైస్‌చైర్మెన్ కోతిసంపత్‌రెడ్డి, మైనార్టీ నాయకుడు ఎస్.కె.సైదా, సమ్మెట సుబ్బరాజు, కస్తాల శ్రావణ్‌కుమార్, సైదులునాయక్,దాసరి పున్నయ్య, బెల్లంకొండ ప్రసాద్ పాల్గొన్నారు

మార్కెట్ కు సెలవు

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మార్కెట్ యార్డుకు రెండు రోజులు ఆదివారం, సోమవారం సెలవులు ప్రకటించుటనైనదని మార్కెట్ కార్యదర్శి శ్రీధర్ శనివారం ప్రకటనలో తెలిపారు. ఈ నెల 18, 19 తేదీల్లో సెలవులు ఉన్నాయని వ్యాపారస్తులకు, గుమస్తాలకు ,కార్మికులు గమనించాలని పేర్కొన్నారు. సెలవు రోజులలో మార్కెట్ కు ఎలాంటి సరుకులు తీసుకొని రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక కమిషన్ దారునిపై ఉన్నదని పేర్కొన్నారు. తిరిగి ఈ నెల20న ఉదయం 5 గంటల నుండి 10 గంటల వరకు మాత్రమే సరుకులను యార్డు లోనికి అనుమతించి క్రయవిక్రయాలు జరుపబడునని తెలిపారు.

చెట్లమధ్య నుండి కరెంట్ లైన్ ...పొంచిఉన్న ప్రమాదం

నవతెలంగాణ-మఠంపల్లి



చెట్లమధ్య నుండి అరకిలోమీటర్ మేర కరెంటులైన్ వైర్లు అల్లుకుపోయి ఉన్నాయి.పెనుప్రమాదం పొంచిఉంది. మండలకేంద్ర సమీపంలోని సబ్‌స్టేషన్ ఎదురుగాగల రహదారికి అవతలి వైపురోడ్డు వెంటవున్నచెట్లు పూర్తిగా ఐదువరుసల కరెంటు వైర్లు అల్లుకుపోయాయి..రైతులు వరి పంటలు సాగు చేస్తున్నారు.రోడ్డు పక్కన ఉన్నచెట్లు పొలంగట్ల పక్కనే ఉన్నాయి.దీంతో విద్యుత్‌ను ప్రసరించే ప్రమాదంవుంది.రైతులు వ్యవసాయ పనులు చేస్తూ,చెట్ల నీడలో సేద తీరుతూ ఉంటారు.ఆసమయంలో విద్యుత్‌షాక్‌కు గురైతే పెనుప్రమాదం సంభస్తుంది.చెట్లుగట్టుపక్కనే ఆనుకొని పొలంలో నీరుండడం, పొలంలోని నీటిలోకి సైతం విద్యుత్ సరఫరాయ ప్రమాదంలేకపోలేదు.ప్రధాన రహదారి పక్కనే ఉన్నా,సబ్‌స్టేషన్ ఎదురుగా వుండి నిత్యం అధికారులు ఆదారి వెంటవెళ్తున్నా వారికి కప్పించట్లేదా అని పలువురు అంటున్నారు. ఇప్పటికైనా వెంటనే చెట్లు తొలగించి ప్రమాదం సంభవించకుండా చూడాలని కోరుతున్నారు.



విద్యార్థులు పట్టుదలతో చదవాలి

నవతెలంగాణ-శాలిగౌరారం

విద్యార్థులు కష్టాన్ని ఇష్టంగా భావించి పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సివిఎస్ పబ్లిక్ రిలేషన్ ఫౌండేషన్ ప్రతినిధి చామల వెంకటరమణారెడ్డి అన్నారు. శాలిగౌరారంలోని జెడ్పీ స్కూల్ లో గత సంవత్సరం పదవ తరగతి లో అత్యధిక మార్కులు సాధించిన బొడ్డు యజ్ఞశ్రీ, అనుముల స్పందన, సూరారం మత్యగిరికి రెండు వేల ఐదు వందల చొప్పున అందజేశారు. పాఠశాల లోని 60 మంది విద్యార్థులకు దాతలు సాయినాథ ఫర్టిలైజర్స్ తరుపున నారగోని రవి, శాలిగౌరారం చెందిన డెంకల వెంకన్న మాతృమూర్తి డెంకల సైదమ్మ జ్ఞాపకార్థం, రిటైర్డ్ ఉపాధ్యాయులు దాచావరం జగదీష్ బాబు సహకారంతో టైలు బ్యాడ్జిలు,షుడులు అందజేశారు.విద్యార్థులకు క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతులు కల్లూరి నాగరాజు, బండారు మహేష్ లు అందజేశారు. ఈ కార్యక్రమం లో పాఠశాల హెచ్ఎం కోట మల్లయ్య, పిఇటి జ్యోతి, లయన్స్ క్లబ్ చార్టర్ ప్రసిడెంట్ బుడిగె శ్రీనివాసులు, జమ్ము శ్రీలత, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కోదండరాం ఎమ్మెల్సీ కావడం పట హర్షం

నవతెలంగాణ-మిర్యాలగూడ

తెలంగాణ మలిదశ ఉద్యమ నేత, జేఏసీ చైర్మన్, ప్రొఫెసర్ కోదండరాం శాసనమండలి సభ్యులుగా ఎన్నిక కావడం పట్ల తెలంగాణ జన సమితి పార్టీ నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన నాగేశ్వర యాదవ్, జిల్లా కార్యదర్శి లావూరి క్రాంతి కుమార్ హర్షం వ్యక్తం చేస్తూ స్థానిక అమరవీరుల స్థూపం దగ్గర స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్షను మలిదశ ఉద్యమంలో ప్రజల వద్దకు తీసుకెళ్లి తెలంగాణలోని ప్రజలందరూ ఉద్యమంలో భాగస్వామ్యం అయ్యేలా పాటుపడి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆకాంక్షను నెరవేర్చారన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి పార్టీ నాయకులు సైదా నాయక్, ప్రకాష్ నాయుడు, యాదవ సంఘం డివిజన్ నాయకులు చేగొండి మురళి యాదవ్, కెపి రాజు యాదవ్, బీసీ సంఘం జిల్లా మహిళా కార్యదర్శి బంటు కవిత, మంగునాయక్ తదితరులు పాల్గొన్నారు.

అవినీతిమయంగా కోదాడ తహసీల్దార్ కార్యాలయం

- లంచాల కోసం కింద సిబ్బందిని వాడుకుంటున్న వైనం
- కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన బాధితులు



నవతెలంగాణ-కోదాడరూరల్

కోదాడ తహసీల్దార్ కార్యాలయం అవినీతిమయంగా మారింది.కంచె చేను వేసిన చందంగా రెవెన్యూ అధికారులకు రైతుల కష్టసుఖాలు తెలుస్తాయనే ఉద్దేశంతో గతంలో ఉన్న ప్రభుత్వం రెవెన్యూశాఖకు భూ రిజిస్ట్రేషన్ బాధ్యతలు అప్పజెప్పడంతో రెవెన్యూ అధికారులు కూడా రైతులను పీడిస్తూ వాటి రిజిస్ట్రేషన్లకు డబ్బులను అందినకాడకల్లా దోచుకుంటున్నారు. పై అధికారులు లంచాల కోసం కింద అధికారులతో పనులు చేయించుకుని దొరికినప్పుడు వారిని బలి పశువులవుతున్నారు.ఇటీవల ధరణి ఆపరేటర్ వెంకయ్య రైతులను పైసలు అడుగుతున్న ఆడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో ఆయనను విధుల నుండి తొలగించారు. ప్రస్తుతం మండలపరిధిలోని కాపుగల్లు గ్రామంలోని నర్రా గురుప్రసాద్ మరణించడంతో వారి వారసులకు భార్య నర్రాపద్మ, నర్ర కోటేశ్వరరావు, నర్రా భరత్ లకు ఫౌతి కోసం 29వ తేదీ సెప్టెంబర్ 2023న మీ సేవలో 50 వేల రూపాయలు చలానా, ధరణి నందు ఫౌతీ కోసం దరఖాస్తు చేసుకున్నారు.అది రిజెక్ట్ చేసి వారిని అనేక ఇబ్బందులు పెట్టి చివరకు లక్ష రూపాయలు డిమాండ్ చేసి... రూ.50వేలు నాగార్జున అనే వ్యక్తి ద్వారా కాపుగల్లు గ్రామానికి పంపించి లంచం తీసుకున్నారని తహసీల్దార్ సాయిగౌడ్, ఆర్ఐ సుజిత్‌కుమార్‌లపై బాధితులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.1,00,000 డిమాండ్ చేస్తూ తహసీల్దార్‌కు ఇవ్వాలని ధరణి ఆపరేటర్ నవీన్‌రెడ్డి ద్వారా రైతుల్ని డిమాండ్ చేస్తూన్న వాయిస్ రికార్డింగ్ సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తుంది. ఇంత జరుగుతున్నా కొంతమంది అధికారులను కాపాడడం కోసం వార్త బయటకు పొక్కకుండా డబ్బులు ఎరచూపి తమ ప్రయత్నాలు చేస్తున్నారు.అధికారులు స్పందించి విచారించి రైతుల సమస్యలు పరిష్కరించి తప్పు చేసిన అధికారులను చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

సమస్యలు పరిష్కరించకుంటే సమ్మె

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



ఆరోగ్య మిత్రల సమస్యలు ఈనెల 20 వరకు పరిష్కరించకపోతే సమ్మె చేసేందుకు సిద్ధంగా ఉన్నామని పలువురు ఆరోగ్య మిత్రలు పేర్కొన్నారు. శనివారం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరిడెంట్ రమణమూర్తికి డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్య మిత్రలందరినీ డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్ గా గుర్తించాలని, జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. కరోనా సమయంలో ఆరోగ్య మిత్రలు అందించిన సేవలను సైతం ప్రభుత్వం ఇప్పటివరకు ప్రత్యేకంగా గుర్తించకపోవడం వల్ల వారంతా మనోవేదన చెందుతున్నారని అన్నారు. ఆరోగ్యశ్రీ ఆరోగ్య మిత్రలు దాదాపు 16 సంవత్సరాల నుంచి ఔట్సోర్సింగ్ ఉద్యోగులుగానే కొనసాగుతున్నారని, ఔట్సోర్సింగ్ ఏజెన్సీ ఉద్యోగులుగా కాకుండా ప్రభుత్వ ఉద్యోగులుగా తమను గుర్తించాలంటూ వారు డిమాండ్ చేశారు. ఆరోగ్యశ్రీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు గోలి నాగరాజు, ఆరోగ్య మిత్రలు పాల్గొన్నారు.

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు

నవతెలంగాణ-తిరుమలగిరి



మండ లంలోని తాటి పాముల గ్రామానికి జిల్లా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆదేశాలతో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సహకారంతో రెండు 25 కె వి విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్లను శనివారం బిగించారు. తాటిపాముల గ్రామంలో ఓవర్ లోడ్‌తో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని గ్రామ కాంగ్రెస్ నాయకులు మంత్రికి విన్నవించడంతో రెండు 25 కె వి విద్యుత్ ట్రాన్సార్మర్లను ఇప్పించడంతో వాటిని హనుమాన్ టెంపుల్ దగ్గర 1, బొడ్రాయి దగ్గర1 విద్యుత్ సిబ్బంది బిగించడం జరిగింది. ఓవర్ లోడు లేకుండా విద్యుత్ ట్రాన్సార్మర్లు ఇప్పించినందుకు మంత్రి ఉత్తమకుమార్ రెడ్డికి, ఎమ్మెల్యే మందుల సామేలు, ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డికి, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ లైన్మెన్ రాజేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్ర యాదగిరి, బోయపల్లి కిషన్, దోర్నాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

శ్రీధర్‌రెడ్డికి సన్మానం

నవతెలంగాణ-కోదాడరూరల్



విధి నిర్వహణలో ప్రజలకు ఉత్తమమైన సేవలు అందించిన ప్రతి ఉద్యోగికి ఎల్లవేళలా గుర్తింపు లభిస్తుందని విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ము ఖ్యమంత్రి చేతుల మీదుగా కోదాడ డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి ఇండియన్ పోలీస్ మేడల్ అందుకున్న సందర్భంగా శనివారం వారిని సంఘంకార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి భారత ప్రభుత్వం తరఫున విదేశాల్లో సైతం పనిచేశారని వారు ఎక్కడ పనిచేసిన విధి నిర్వహణలో అంకితభావంతో ప్రజలకు సేవలు అందిస్తారని ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సుదర్శన్‌రెడ్డి, బొల్లు రాంబాబు, గడ్డం నరసయ్య, లక్ష్మీకాంతారెడ్డి, పొట్ట జగన్మోహన్ రావు,పోటు రంగారావు, భిక్షం, భ్రమరాంబ, జాఫర్, రుక్నుద్దీన్,హరిబాబు, సాంబులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
ఆదివారం | ఆగస్టు 18, 2024 | www.navatelangana.com

గ్రీన్‌గ్రోవ్‌లో రక్షాబంధన్ వేడుకలు

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని గ్రీన్‌గ్రోవ్ పాఠశాలలో శనివారం విద్యార్థులు రక్షాబంధన్(రాఖీ పండుగ) వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్నారి విద్యార్థులు తమ హస్తకళతో చక్కనిరాఖీలు



తయారుచేసి తోటి విద్యార్థులకు రాఖీలు కట్టి, మిఠాయిలు తినిపించి ఒకరికొకరు అభినందనలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్‌పర్సన్ బండి వీణఅనిల్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఒకరికొకరు కలకాలం రక్షగా, స్నేహంగా ఉండాలని భగవంతున్ని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఎస్.లక్ష్మీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పట్టణ ఎస్‌ఐలకు సన్మానం

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

యాదాద్రి భువనగిరి జిల్లా యాదవ విద్యావంతుల వేదిక, యాదవసంఘం ఆధ్వర్యంలో శనివారం భువనగిరి పట్టణ ఎస్సైలు కుమారస్వామి, డి.మల్లయ్యలకు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యాదవ సంఘం నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల యాద మల్లయ్యయాదవ్, రాసాల దత్తుయాదవ్, ఉడుత నరసింహ యాదవ్, సింగనబోయిన మల్లేష్ యాదవ్, అవిశెట్టి రమేష్‌యాదవ్, నరాల రాజుయాదవ్, తుమ్మేటి వెంకటేష్‌యాదవ్, మేకల బాలు యాదవ్, ఎర్రబోయిన రాజు యాదవ్, కడారి నరేష్‌యాదవ్, నాయకులు పాల్గొన్నారు.



కలకత్తాలో డాక్టర్ హత్యపై నిరసన

- ఓపీడీ మెడికల్ సేవలు నిలిపివేత

నవతెలంగాణ-భువనగిరి

కలకత్తాలో జరిగిన జూనియర్ డాక్టర్ హత్యను జిల్లా ఐఎంఏ డాక్టర్లు మెడికల్ కాలేజీ డాక్టర్లు గవర్నమెంట్ డాక్టర్లు గ్రామీణ వైద్యుల సంఘం తీవ్రంగా ఖండించింది. నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. శనివారం భువనగిరిలో జూనియర్ డాక్టర్ హత్యను నిరసిస్తూ జిల్లా ఆసుపత్రి నుండి అంబేద్కర్ చౌరస్తా వద్దకు డాక్టర్లు, సిబ్బంది నల్లబ్యాడ్జీలు ధరించి సామూహిక నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఐఎంఏ జిల్లా అధ్యక్షులు డాక్టర్ విజయ భార్గవ్ మాట్లాడారు. ఇలాంటి ఘటన జరగడం బాధాకరమన్నారు. ఈసంఘటనలు పునరావృత్తం జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. డాక్టర్లు రాధాకృష్ణ, అజయ్



చౌటుప్పల్‌లో..

కుమార్, కృష్ణ చైతన్య,అనిల్‌కుమార్,రాజ్‌కుమార్,సుమతి, ఆర్ఎంపీ, పీఎంపీ అనుభవ గ్రామీణ వైద్యుల సంఘం భువనగిరి సభ్యులు కొండ



రాజపేటలో...

సోమయ్య, రఘునందన్, కీసరి రవీందర్‌రెడ్డి,జి.నర్సింహయాదవ్, యాదగిరిగుట్ట నరసింహారెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

భువనగిరికలెక్టరేట్ : ఆర్‌జీ కార్ హాస్పిటల్‌లో హత్యాచారానికి గురైన డాక్టర్ మౌమితకు న్యాయం జరగాలని శనివారం శ్రీసాయి ప్రశాంతి విద్యానికేతన్ విద్యార్థులు, ఉపాధ్యాయులు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేసి, అందరూ ఏరియాహాస్పిటల్ వరకూ ర్యాలీ నిర్వహించారు.ఏరియా హాస్పిటల్ వద్ద విద్యార్థులు,ఉపాధ్యాయులు ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా రేపిష్టులను వెంటనే ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని, అందుకు



భువనగిరిలో...

అవసరమైన చట్టాలను చేయాలని నిరసన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తోటకూర యాదయ్య, పూర్వ విద్యార్థులు జూనియర్ డాక్టర్ నాంపల్లి ప్రవీణ్, తోటకూర జాహ్నవి, ఉపాధ్యాయులు కౌసల్య, సురేందర్, భవ్య, అనిల్‌కుమార్, నవరతన్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పశ్చిమ బెంగాల్ రాజధాని కలకత్తాలో ట్రైనీ వైద్యురాలు పై జరిగిన లైంగిక దాడి హత్యను ఖండిస్తూ దేశవ్యాప్త నిరసనలో భాగంగా శనివారం భూదాన్ పోచంపల్లి డాక్టర్లు గాంధీ విగ్రహం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి బంద్ పాటించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు సూర్యపెల్లి ప్రమోదు ఈత భాస్కర్, డాక్టర్ నాయుడు నరేష్‌కుమార్,మెడికల్ షాప్ అసోసియేషన్ హరిశంకర్,ఎస్.లక్ష్మీనారాయణ, అశోక్, గడ్డంవెంకటేశం తదితరులు పాల్గొన్నారు.



రామన్నపేటలో..

రామన్నపేట: స్థానిక ఏరియా హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది ఐఎంఏ పిలుపులో భాగంగా హాస్పిటల్ ఎదుట నల్ల బ్యాడ్జీలు ధరించి, మౌనంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హెడ్‌నర్స్,స్టాఫ్‌నర్స్‌లు రాణి, సుశీల, కవిత, శషాజియా, సబిత, పద్మ సిబ్బంది రచిత, కొమ్ము వెంకటేష్, సత్యనారాయణ, నిర్మల, రామలింగం, రాజు తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : చౌటుప్పల్ ప్రభుత్వాసుపత్రిలోని వైద్యులు, వైద్య సిబ్బంది నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తంచేశారు. ప్రభుత్వాస్పత్రి నుండి గాంధీపార్కు వరకు ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వం కఠినమైన చట్టాలు తేవాలని, వైద్యులు, సిబ్బందికి 24 గంటలు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రాజపేట: మండలకేంద్రంలో దళిత బహుజన సంఘాలు, గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ



భూదాన్‌పోచంపల్లిలో..

కార్యక్రమంలో రాష్ట్ర టీసీ సంఘం నేత జూకంటి ప్రవీణ్ కుమార్, ఎంఈఎఫ్ జిల్లా ఇన్‌చార్జి ఇంజ మహేష్‌మాదిగ, ఎమ్మార్పీఎస్ మోత్కుపల్లి నవీన్‌కుమార్,ఎంఈఓ మండల నాయకులు పి.సమ్మయ్యమాదిగ, గ్రామీణ



భువనగిరిలో...

వైద్యుల సంఘం, నేతలు, చింతలరవి, ఠాకూర్ కిషన్ సింగ్, దివాకర్,అఖిలపక్ష నాయకులు, బెడుద వీరేశం, బీర్రు లవన్‌కుమార్, భిక్షపతి గౌడ్, జంగ యాదగిరి,గుర్రం స్వామి, తదితరులు పాల్గొన్నారు.

అడ్డగూడూర్ : మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్‌కుమార్,వారి సిబ్బందితో కలిసి ధర్నా నిర్వహించారు.న్యాయం కావాలంటూ ప్లకార్డులు పట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రమణారెడ్డి, ఫార్మాసిస్టు పవన్, ఏఎన్ఎంలు సీహెచ్.జ్యోతిమేరి, జి .లలితకుమారి, ఎ.రమా, మరియరాణి,వెంకటరమణ, విజయ , గీత, ఎంఎల్‌హెచ్‌పీ మౌనిక, సైదులు, అశోక్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.



అడ్డగూడూర్‌లో..



'దివిస్' నుండి కాలుష్యం వల్ల నష్టపోయిన ...

రైతాంగాన్ని ఆదుకోవాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

దివిస్ పరిశ్రమ నుండి వెలువడే రసాయనాల వల్ల భూగర్భ కాలుష్యం ఏర్పడి ఆరెగూడెం గ్రామంలో ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని,నష్టపోయిన రైతులను ఆదుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ డిమాండ్ చేశారు. శనివారం ఆ పార్టీ బృందం పంటలను పరిశీలించింది.రైతులు,ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని మాట్లాడారు.కాలుష్యం వల్ల పంటలు తీవ్రంగా నష్టపోతున్నారని,బర్రెలు మూగ జీవాలు మృత్యువాత పడుతున్నాయన్నారు. దివిస్ చుట్టుపక్కల గ్రామాలలో 200 నుండి 300 ఫీట్ల లోతుల్లో రసాయనలతో పూర్తిగా భూగర్భ జలాలు కాలుష్యంగా మారి బోరు నుంచి వచ్చే నీళు వ్యవసాయానికి,గేదెలు తాగకుండా దుర్గంధమైన వాసనతో నిరుపయోగంగా మారాయని వాపోయారు. వ్యవసాయం,గేదెలపై ఆధారపడిన రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. ప్రజలకు అనారోగ్య సమస్యలు, గేదెలకు చర్మవ్యాధులతో మృత్యువాత పడుతున్నాయన్నారు.పరిశ్రమల కాలుష్యం వల్ల భవిష్యత్‌లో నోమ్యాన్ జోన్‌గా ప్రకటించే అవకాశం ఉందన్నారు.కాలుష్యం వల్ల రైతాంగం తీవ్ర ఇబ్బందులకు గురవుతా ఉంటే పీసీబీ అధికారులు కంపెనీ యాజమాన్యం ముడుపుల మత్తులో ఉన్నారని విమర్శించారు.ప్రజల మద్దతుతో ఎన్నికైన ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి కంపెనీల కాలుష్యం పట్ల స్పందించకపోవడం కారణం ఏంటని ప్రశ్నించారు.కంపెనీల కాలుష్యం పట్ల ప్రభుత్వ యంత్రాంగం స్పందించకపోతే తమ పార్టీ ఆధ్వర్యంలో ప్రజాదర్బార్ నిర్వహిస్తామని తెలిపారు.దివిస్ పరిశ్రమ కాలుష్యంపై రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత స్థాయి కమిటీతో విచారణ జరపాలని డిమాండ్ చేశారు.ఈనెల 21వ తేదీన నష్టపోయిన రైతులతో కలెక్టర్ కలుస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, మండలకార్యదర్శి గంగదేవి సైదులు,డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేశం,సీపీఐ(ఎం) మండల కార్యదర్శివర్గ సభ్యులు చీరిక సంజీవరెడ్డి, డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె మధుకృష్ణ,నాయకులు బోయయాదయ్య, రైతులు అనంతుల రాములు, గుండెబోయిన బాలకృష్ణ,సబిత, శ్రీరాముల బక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

పగిడిపల్లిలో విలేజ్ హెల్త్ న్యూట్రిషన్ డే

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

భువనగిరి మండలంలోని బొల్లెపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రంపరిధిలోని పగిడిపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న విలేజ్ హెల్త్ న్యూట్రిషన్ డే కార్యక్రమాన్ని పురస్కరించుకొని శనివారం జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ రామకృష్ణారావు సందర్శించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రతి పిల్లవాడి టీకాలు తప్పనిసరిగా తీసుకోవాలని,గర్భిణులు టీడీ వ్యాక్సిన్ రెండు మోతాదులు తీసుకోవాలన్నారు. ప్రతి పిల్లవాడికి తల్లిపాలు పట్టించాలని, బాలింతలు సరైన పోషకాహారాన్ని తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతారం పల్లె దవాఖాన డాక్టర్ మురళి,సురేష్‌కుమార్,రమాదేవి, జిల్లా వ్యాక్సిన్ కోల్డ్ చైన్ మేనేజర్ వీరేందర్‌కుమార్, కృష్ణ, మాధవి, నర్సమ్మ, కల్పన,అంగన్‌వాడీలు, ఆశాలు పాల్గొన్నారు.

రైతుకుటుంబానికి చేయూత

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని చందుపట్ల గ్రామంలో రైతు దంతూరి జంగయ్య (80) అనారోగ్యంతో మృతిచెందగా, అయన కుటుంబానికి చందుపట్ల బ్యాంకు తరపున బ్యాంకు చైర్మెన్ మందడి లక్ష్మీనర్సింహారెడ్డి రూ.30 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం డైరెక్టర్లు బల్గూరి మధుసూదన్‌రెడ్డి, సుబ్బురు మహేందర్, సంఘం సిబ్బంది, సీఈఓ దంతూరినర్సింహ,నల్లమాసురాములు, గుర్రంనాగరాజు, సభ్యులు,రైతులు పాల్గొన్నారు.

మందకృష్ణ మాదిగకు సన్మానం

నవతెలంగాణ-రాజపేట



ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సుప్రీంకోర్టు ద్వారా సాధించిన మాదిగల మహాత్ముడు మందకృష్ణ మాదిగ అని వర్గీకరణ సాధించి హైదరాబాద్ గడ్డపైన అడుగుపెట్టిన ఆయన్ను హైదరాబాద్‌లోని డీడీకాలనీలో ఎంఈఎఫ్ జిల్లా ఇన్‌చార్జి ఇంజ మహేశ్‌మాదిగ శనివారం కలిశారు.శాలువా, పూలబొకేతో సన్మానించారు.

రూ.2లక్షల రుణమాఫీపై అధికార పార్టీలోనూ అసంతృప్తి

నవతెలంగాణ-రాజపేట

ప్రభుత్వం అమలు చేసిన రూ.2లక్షల రైతు రుణమాఫీ విషయంలో అధికార పార్టీ వారు కూడా అసంతృప్తితో ఉన్నారని బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు సట్టు తిరుమలేష్ ఆరోపించారు.శనివారం బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. నమ్మకంతో ఓటేసిన రైతులు, అధికార కాంగ్రెస్ ప్రతినిధులు నాయకులూ కూడా రూ.2లక్షల రుణమాఫీ విషయంలో ప్రభుత్వం చెప్పిందొకటి చేసిందొకటి అన్నట్లుగా ఉందంటున్నారు. మండలంలోని పలు గ్రామాలలోని రైతులు రాజపేట కాంగ్రెస్ మండల నాయకులకు ఫోన్ చేసి రూ.2లక్షల రుణమాఫీతో తమను మోసం చేశారని నిలదీస్తున్నట్లు చెప్పారు.

చందనలో రాఖీ పౌర్ణమి

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని చందన స్కూల్‌లో రాఖీ పౌర్ణమి సందర్భంగా శనివారం రక్షాబంధన్‌ను ఘనంగా నిర్వహించారు. పిల్లలు రాఖీలు కట్టుకొని స్వీట్లు



తినిపించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ అవ్వారు రామేశ్వరి మాట్లాడుతూ నేటి సమాజంలో ప్రతి ఒక్క ఆడపిల్లను సొంత సోదరిగా భావించాలని, పిల్లలు చిన్నతనం నుండే అమ్మాయిల పట్ల గౌరవంగా ఉండాలని తెలిపారు. అన్నాచెల్లెళ్లు, అక్కా తమ్ముళ్ల మధ్య సంబంధం ఎంతో మధురమైందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వప్న, పద్మ, రేణుక, గీత, అర్చన, జగదీశ్వరి, కవిత, దీప, శ్రీలత, లావణ్య, రమ పాల్గొన్నారు.

రెవెన్యూ డివిజన్ ఏర్పాటు హామీ అమలు చేయాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేర్ రెవెన్యూ డివిజన్ ఏర్పాటు హామీని ప్రభుత్వం అమలు చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. మండలకేంద్రంలో దినేష్ గార్డెన్‌వద్ద అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన కోసం రాష్ట్ర అసెంబ్లీలో తమ వంతు కృషి చేయాలని కోరుతూ ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ పసుపునూరి వీరేశం, రాచకొండ జనార్దన్,



చెక్క వెంకటేష్, మొరిగాడి చంద్రశేఖర్, ఎండి సలీం, బాంబేరవి, కామిటికారి అశోక్,సముద్రాల సత్యం, కామెడి ఉప్పలయ్య, కళ్లెపు అడవయ్య బి.కుమార్, పంగ రవి, మంచాల మల్లేశం పాల్గొన్నారు.

20 నుంచి ఓటరు జాబితాను సవరిస్తాం

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

ఈనెల 20 నుండి ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, వచ్చే జనవరి 6 వ తేదీన తుది ఓటరు జాబితాను ప్రచురిస్తామని కలెక్టరు హనుమంత్ కే.జెండగే తెలిపారు. శనివారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్‌రెడ్డి, అదనపు ఛీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ లోకేశ్‌కుమార్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈనెల 20 నుండి నిర్వహించబోయే ప్రత్యేక ఓటరు జాబితా సవరణ



కార్యక్రమంపై సమీక్షించి పలు సూచనలు, సలహాలు అందచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 20 నుండి వచ్చే అక్టోబరు 18 వరకు ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం నిర్వహించ బడుతుందన్నారు. ఇంటింటా సర్వేతో బూత్‌లెవల్ అధికారులు ఇంటింటికి వెళ్లి పరిశీలించి కొత్త ఓటర్ల నమోదు, చిరునామా మార్పు, తప్పులు సవరణ వంటి పనులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఒకే చిరునామాపై ఎక్కువ ఓట్లు వంటి అంశాలపై ప్రతేక దృష్టి సారించడం జరుగుతుందని తెలిపారు. వచ్చే అక్టోబరు 29 న ముసాయిదా ఓటరు జాబితాను ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. వీటిపై సవరణలు, అభ్యంతరాలకు నవంబరు 28 వరకు స్వీకరిస్తారని, డిసెంబరు 24 లోపు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. వచ్చే జనవరి 6వ తేదీన తుది ఓటరు జాబితా ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. ఓటరు జాబితా రూపకల్పనలో ఇంటింటి సర్వే చాలా ముఖ్యమని, ఇ.ఆర్.ఓ., ఎఇఆర్, సూపర్వైజర్ల పర్యవేక్షణలో బూత్ లెవల్ ఆఫీసర్లు ఇంటింటి సర్వే చేపడతారని, ఇందుకోసం నియోజక వర్గ స్థాయిలో మాస్టర్ ట్రైనర్స్ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఓటు హక్కు నమోదు కోసం 18 సంవత్సరాలు నిండబోయే యువత వివరాలను బూత్ లెవల్ అధికారుల ద్వారా ముందుగానే సేకరించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని రెండు నియోజక వర్గాలైన ఆలేరు, భువనగిరి అసెంబ్లీ నియోజక వర్గాలకు సంబంధించి ఆలేరు నియోజక వర్గానికి 309 పోలింగ్ స్టేషన్లు, భువనగిరి నియోజక వర్గానికి 257 పోలింగ్ కేంద్రాలు కలిపి మొత్తం 566 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని తెలిపారు. భువనగిరి అసెంబ్లీ నియోజక వర్గంలో 1,08,894 మంది పురుష, 1,11,900 మంది మహిళా ఓటర్లు, ఒక ట్రాన్స్‌జెండర్ కలిపి మొత్తం 2,20,795 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఆలేరు అసెంబ్లీ నియోజక వర్గానికి సంబంధించి 1,16,884 మంది పురుష, 1,18,317 మంది మహిళా ఓటర్లు, 19 మంది ట్రాన్స్ జెండర్లో కలిపి మొత్తం 2,35,220 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టరు పి.బెన్‌షాలోమ్, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు కె.గంగాధర్, భువనగిరి ఆర్డీఓ అమరేందర్, ఎన్నికల విభాగం డిప్యూటీ తహసీల్దార్లు సురేష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఉత్తమ విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు ప్రదానం

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలం చల్లూరు ఉన్నత పాఠశాలలో అన్ని తరగతులలో ఉత్తమ ఉపాధ్యాయులను ప్రోత్సహిస్తూ ఆర్థికవేత్త కంచర్ల రామచెంద్రారెడ్డి విద్యార్థుల ప్రతిభ మెరుగుపరచడానికి ప్రతి సంవత్సరం బహుమానం నగదు రూపంలో షీల్డ్‌లు అందజేస్తూ అభినందిస్తున్నారు. శనివారం తాజా మాజీ ఉపసర్పంచ్ బింగి శ్రీనివాసులు విలేకర్లతో మాట్లాడారు. 10వ తరగతిలో ప్రథమబహుమతి రూ.15వేలు, ద్వితీయ బహుమతి రూ.10వేలు అందజేశారు. చిన్న వయస్సులో ప్రమాదంలో మరణించిన మాదగాని పరశురాములుకు సంతాపం తెలుపుతూ వారి చిన్న పిల్లలకు కేకేఆర్ ఫౌండేషన్ తరుపున ఆర్థికసాయం అమ్మాయికి రూ.15వేలు, అబ్బాయికి రూ.10వేలు డిపాజిట్ చేశారు. హైస్కూల్ విద్యార్థులకు ప్రతి సంవత్సరం ఆటలపోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ఉచితంగా మాజీ ఉపసర్పంచ్ బింగి శ్రీనివాస్, తల్లిదండ్రులు బింగి నర్సమ్మ, యాదగిర్ల జ్ఞాపకార్థం నారాయణ కాలేజీల డీన్ మహేశ్వరం శ్రీనివాస్ తల్లి యాదమ్మ,యాదగిరి జ్ఞాపకార్థం బహుమతులు ప్రదానం చేశారు. వంచ శ్రీనివాస్‌రెడ్డి కూడా ప్రతి సంవత్సరం ప్రథమ బహుమతి రూ.10వేలు, ద్వితీయ బహుమతి 5000 రూపాయలు అందజేస్తున్నారు. అలాగే ఆర్కాల గాలిరెడ్డి కూడా ప్రథమ, ద్వితీయ బహుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రధానోపాధ్యాయులు వసంత అధ్యక్షతన ఉపాధ్యాయులు రాజు, అతిథులుగా గ్రామ పంచాయతీ మహేశ్ విద్యాకమిటి చెర్మన్ భీమగాని కవిత, ఉపాధ్యాయబృందం, యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పేషెంట్ల పట్ల అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలి

- కలెక్టర్ హనుమంత్ కే.జెండగే

నవతెలంగాణ-వలిగొండ

మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ హనుమంతుకె.జెండగే శనివారం సందర్శించారు. ప్రతిరోజు వస్తున్న అవుట్ పేషెంట్ల వివరాలు, ల్యాబ్ లో నిర్వహిస్తున్న పరీక్షల వివరాలను పరిశీలించాలని తెలిపారు వార్డులు తిరిగి పేషెంట్లతో ఏ సమస్యలపై ఆస్పత్రికి వచ్చింది అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలం కాబట్టి సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. అందుబాటులో అన్ని రకాల మందులను, రాపిడ్ కిట్స్ సిద్ధంగా ఉంచుకోవాలని వైద్యాధికారులకు సూచించారు. ఆరోగ్య కేంద్రంలో పారిశుధ్య పనులు పక్కాగా నిర్వహించాలని,



దోమలవ్యాప్తి నివారణకు అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యకేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్వర్ణలత, డాక్టర్ స్వామి, ఎంపీడీఓ జితేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్‌లో చేరిక



- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్‌లో వివిధ పార్టీల నుండి చేరుతున్నారని రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మండల కేంద్రంలో శనివారం కాంగ్రెస్ కార్యాలయం వద్ద సాయిగూడెం గ్రామం నుండి పెద్దఎత్తున ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగామ ఉపేందర్‌రెడ్డి సమక్షంలో వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. మైల శ్రీశైలం, భీమగాని వెంకటేష్,యాదల్లి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పలువురు చేరారు. ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎ ఏ ఎజాస్, మహిళ జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ వెంకట స్వామి,కట్టే గోముల సాగర్ రెడ్డి, చింతల పాణి సునీత శ్రీనివాస్ రెడ్డి, వల్లెపు ఉప్పలయ్య, సాయిగూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు రమేష్, జ్ఞానేందర్, భీమగాని ప్రభు తదితరులు పాల్గొన్నారు.

గృహజ్యోతికి దరఖాస్తు చేసుకోండి

- మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్

నవతెలంగాణ-భువనగిరి

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన గృహజ్యోతి జీరో బిల్లుకై అర్హులైన వారు ఈనెల 20వ తేదీన స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లో దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో దరఖాస్తు చేసుకున్న ఆరు గ్యారెంటీ ల స్కీముకు సంబంధించిన అభయహస్తం యొక్క రసీదులు తీసుకొని మున్సిపల్ కార్యాలయానికి రావాలని కోరారు.

రైళ్లను ఆపాలని కోరుతూ ఎంపీకి వినతి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో ప్రయాణికుల సౌకర్యార్థం పలు రైళ్లను ఆగేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ, ఆలేర్ రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు ప్రక్రియ ప్రారంభించాలని, మండల కేంద్రంలో వైఎస్ఎన్ గార్డెన్ వద్ద ,భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి అఖిలపక్ష కమిటీ సభ్యులు వినతిపత్రం అందజేశారు. దక్షిణ ఎక్స్‌ప్రెస్, మచిలీపట్నం ఎక్స్‌ప్రెస్, పద్మావతిఎక్స్‌ప్రెస్,పుష్పుల్ రెండవ ట్రిప్



ఆలేరులో నిలుపుదల కోసం తమ వంతు కృషి చేయాలని అఖిలపక్ష కమిటీ సభ్యులు పేర్కొన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో కన్వీనర్ పసుపు నూరి వీరేశం, కో కన్వీనర్లు రాచకొండ జనార్దన్, మొరిగాడి చంద్రశేఖర్, చెక్క వెంకటేష్ ,ఎండి సలీం ,కామెడీకారి అశోక్,సముద్రాల సత్యం,కెమిడి ఉప్పలయ్య, కళ్లెపు అడవయ్య ,పంగ రవి ,బాంబే రవి ,బి కుమార్, మంచన మల్లేశం తదితరులు ఉన్నారు.

ప్లాస్టిక్ వాడకం వల్ల జరిగే నష్టాలపై అవగాహన

నవతెలంగాణ-దేవరకొండ

స్వచ్ఛ సర్వేక్షన్-2024లో భాగంగా సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధంపై శనివారం స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకాన్ని బహిష్కరించి, పట్టణాన్ని ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత అందరిపై ఉందని సూచించారు. ప్లాస్టిక్ అమ్మకదారులకు మరియు కొనుగోలుదారులకు



జరిమానాల విధించడం జరుగుతుందని హెచ్చరించారు. వ్యాపారవేత్తలు, హెూల్సేల్ దుకాణదారులు, చికెన్ మరియు మటన్ షాప్ వ్యాపారులకు అవగాహన కల్పించారు. ఈ అవగాహన సదస్సులో మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ సక్కు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



వైద్యురాలి అత్యాచార ఘటనకు నిరసన

నవతెలంగాణ-ఆలేరుటౌన్

కలకత్తాలో జరిగిన వైద్యురాలి అత్యాచార ఘటనకు నిరసనగా ఆలేరు మండల కేంద్రంలో శనివారం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో డాక్టర్లు సిబ్బంది ప్లకార్డులు చేతబూని నిరసన తెలిపారు. నిందితులను కఠినంగా శిక్షించాలని నినాదాలు చేశారు.డాక్టర్లు సిబ్బంది గంటపాటు కొద్దిసేపు విధులను బహిష్కరించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్లు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

జిల్లాలో విజృంభిస్తున్న డెంగ్యూ

- జిల్లాలో 300లకు దాటిన పాజిటివ్ కేసులు
- ఆందోళనలో ప్రజలు
- పలు ఆస్పత్రుల్లో డెంగ్యూ ,మలేరియా బాధితులు
- రోగులతో కిటకిటలాడుతున్న ఆసుపత్రులు, ఫీజులు ,పరీక్షలపేరిట దోపిడీ
- పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి,అప్రమత్తంగా ఉండాలి
- డీఎంహెచ్ఓ కోటాచలం

జిల్లాలో డెంగ్యూ విజృంభిస్తోంది.గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి జిల్లా లోని పలు ప్రాంతాల్లో డెంగ్యూ పంజా విసురుతుంది.దీంతో జిల్లాలో ఇప్పటికే 300 లకు పైగా డెంగ్యూ కేసులు నమోదయ్యాయి. గత సంవత్సరం కేవలం వంద లోపే కేసులే నమోదు కాగా ఈసారి మాత్రం అందుకు భిన్నంగా మూడు వందలకు పైగా డెంగ్యూ వ్యాధి కేసులు నమోదు కావడం ప్రజల్లో ఆందోళన రేకెస్తుంది. ప్రధానంగా జిల్లాలో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా ఉండటం వల్ల దోమలు వ్యాపి చెంది విష జ్వరాలతో పాటు డెంగ్యూ కేసులు కూడా విజృంభిస్తున్నాయి. పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడం శానిటేషన్ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడంతో ప్రజలు డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, డయేరియా తో అల్లాడుతున్న పరిస్థితి జిల్లాలో నెలకొంది. ప్రధానంగా వాతావరణంలో వచ్చిన మార్పులతో పాటు వర్షాలు కురుస్తుండడంతో ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడుతున్నారు. కొన్ని రోజుల నుండి జిల్లాలో గల పట్టణ, గ్రామాలలో ప్రజలు విష జ్వరాలతో తల్లడిల్లుతున్నారు. ప్రతి ఇంటిలో ఒకరిద్దరు చొప్పున మంచాన పడుతున్నారు.

నవతెలంగాణ-సూర్యాపేట

ప్రధానంగా కొన్ని పట్టణాలు, గ్రామాలలో శానిటేషన్ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో దోమలు వృద్ధి చెందుతున్నాయి.ఇది గాక గ్రామాల్లో అధికారుల పాలన తో మురికి కాల్వలను పది నుండి ఇరవై రోజుల వరకు తీయక పోవడంతో చెత్తా,చెదారం, పూడిక పేరుకుపోయి దోమలు మరింతగా విజృంభిస్తున్నాయి. తద్వారా అవి నివాసంలోకి చేరి ప్రజలను కుట్టు తున్నాయి. దీంతో పలువురు విషజ్వరాలతో పాటు డెంగ్యూ, మలేరియా తదితర వ్యాధుల బారిన పడుతున్నారు.

వైద్యుల కొరత....

జిల్లాలో 23 పీహెచ్‌సీసెంటర్ లతోపాటు సూర్యాపేట, కోదాడ, హుజూర్‌నగర్ లో ఏరియా ఆస్పత్రులు ఉన్నాయి. వీటిలో సరిపడా వైద్యులు లేకపోవడంతో పాటు అందుబాటులో మందులు ఉండక పోవడంతో జబ్బుల బారిన పడిన ప్రజలు ప్రయివేటు ఆస్పత్రుల వైపు పరిగెడుతున్నారు. కాగా జిల్లా వ్యాప్తంగా వంద కి పైగా ప్రయివేటు ఆస్పత్రులు ఉన్నాయి. ఇందులో జిల్లా కేంద్రంలోనే 50 కి పైగాప్రయివేటు ఆస్పత్రులు, 25 వరకు డయాగ్నస్టిక్ సెంటర్లు ఉన్నాయి. ఖరీదైన వైద్యం చేయించుకోలేని నిరుపేదలు స్థానిక ఏరియా ఆస్పత్రిలో చికిత్స చేయించుకుంటున్నారు.

ఏరియాస్పత్రి కిటకిట....

ఇటీవల కురుస్తున్న వర్షాలకు జిల్లా కేంద్రంలోని ఏరియాస్పత్రిలో ఓ పిఒకేసారిగా ఐదు వందల నుండి 1200 వరకు పెరిగింది. ప్రధానంగా డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, డయేరియా వంటి సీజనల్ వ్యాధులతో బాధ పడుతున్న ఇక్కడ చికిత్స పొందుతున్నారు.ఇప్పటికే పలు మార్లు కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఏరియా ఆసుపత్రిని సందర్శిస్తూ రోగులకు అందుతున్న వైద్యం పట్ల వాకబు చేస్తున్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చికిత్స అందే విధంగా చర్యలు తీసుకోవాలని వైద్యులకు సూచిస్తున్నారు.

కొన్నిప్రయివేటు ఆస్పత్రుల్లో దోపిడీ...

జిల్లాలో ఉన్న కొన్ని ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్యులు డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ లాంటి వ్యాధుల పట్ల రోగులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ప్రజలు సాధారణ జ్వరం తోనే ఆసుపత్రికి వస్తే రక్త పరీక్షల కోసం రకరకాల పేర్లతో డయాగ్నస్టిక్ సెంటర్లకు చీటీలు రాసి పంపిస్తున్నారు. అక్కడ రకరకాల పరీక్షల పేరుతో ఐదు వందల నుండి 1500 వరకు ఫీజు తీసుకుని రిపోర్టును రోగి చేతికి అందిస్తున్నారు. ఈ రిపోర్టుతో ఆసుపత్రికి వెళితే అక్కడ డాక్టర్ రక్త కణాల సంఖ్య తగ్గిందని ప్లేట్ లెట్స్ ను ఎక్కించు కోకపోతే ప్రాణానికి పని ముప్పు అని చెబుతున్నారు. రోజు మందులు వాడితే రోగం, విషజ్వరం అందుబాటులోకి వస్తుందని డాక్టర్లు చెబుతుండడంతో చేసేదిలేక పేషెంట్లు ఆయా ఆస్పత్రుల్లో అడ్మిట్ అవుతున్నారు. ట్రీట్మెంట్ చేయాలని చెప్తూ వెయ్యి రూపాయల మందులు రాసి కేవలం సెలైన్ బాటిల్ మాత్రమే ఇస్తున్నా పరిస్థితులు ఇక్కడ నెలకొన్నాయి.ఈ క్రమంలోనే రోగ నిర్ధారణ ను డాక్టర్ సరిగ్గా గుర్తించక పోవడంతో రోగం ముదిరి ప్రాణాలు కోల్పోయిన పరిస్థితి ఇక్కడ నెలకొంది.కాగా గతంలో జిల్లా కేంద్రంలో రెండు మూడు ఆస్పత్రులలో ట్రీట్మెంట్ జరుగుతున్న సమయంలోనే పలువురు బాధితులు మృతి చెందిన విషయం విదితమే. కొంతమంది స్థానిక వైద్యులు బాధితుల రక్త కణాలు తగ్గడాన్ని ఆసరాగా చేసుకుని ట్రీట్మెంట్ పేరుతో బాధితుల జేబులకు చిల్లులు పెడుతున్నారు.గతంలో రోగ నిర్ధారణ విషయంలో డాక్టర్లు సరిగ్గా గుర్తించక పోవడంతో పట్టణానికి చెందిన ప్రవళిక అనే



బాలిక విషజ్వరంతో మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ఘటన మరువక ముందే భగత్ సింగ్ నగర్ లో ఆనాడే శ్రావణి అనే అమ్మాయి డెంగ్యూ వ్యాధితో మృతి చెందింది. ఇక్కడ కూడా డాక్టర్ రోగ నిర్ధారణ చేయకుండా మూడు రోజులపాటు ట్రీట్మెంట్ చేయడంతో విష జ్వరం విషమించి హైదరాబాద్ లో చికిత్స పొందుతూ డెంగ్యూ తో మృతి చెందింది.

పెరుగుతున్న డెంగ్యూ వ్యాధి గ్రస్తులు...

ప్రస్తుతానికి జిల్లాలోని లింగగిరి,త్రిపురవరం, రేపాల, కోదాడ పియస్ పరిధిలో ఇంకా చిలుకూరు, బక్కయగూడెం,బేతావోలు తదితర ప్రాంతాల్లో డెంగ్యూ కేసులు అధికంగా నమోదు అవుతున్నాయని వైద్యులు చెబుతున్నారు.ఇందులో భాగంగా జులై నెలలో 172 డెంగ్యూ కేసులు నమోదు కాగా ఆగస్టులో 146 కేసులు నమోదయ్యాయి. ఈ క్రమంలో ఇంకా వెలుగులోకి రాని డెంగ్యూ కేసులు చాలా ఉన్నట్లుగా రోగులతో కిటకిటలాడుతున్న ప్రైవేట్ ఆస్పత్రులను చూస్తే తెలుస్తుంది. ఇదిలా ఉండగా సూర్యాపేట లో తప్పితే జిల్లాలో ఏ ప్రభుత్వ ఆసుపత్రిలో కూడా డెంగ్యూ కేసులను గుర్తించే యంత్రాలు లేకపోవడంతో వైద్యాధికారులు కొన్ని పరీక్షల కోసం అత్యవసరంగా హైదరాబాదులో చేయించాల్సిన దుస్థితి జిల్లాలో నెలకొంది. కాగా ప్లేట్లెట్ సంఖ్య తగ్గగానే బాధితులు టెన్షన్ లో ప్రైవేట్ ఆస్పత్రుల చుట్టూ లేకపోతే హైదరాబాద్, ఖమ్మం కు వెళ్లడం లక్షలు ఖర్చు చేస్తున్నారే తప్ప సూర్యాపేట , కోదాడ ఏరియా ఆస్పత్రిలో ఉన్న ప్లేట్ లెట్స్ మిషన్ లను గుర్తించకపోవడం శోష నియం. రోగుల నుండి కొంతమంది వైద్యులు అప్పనంగా వేలు దోచుకుంటున్నప్పటికీ సంబంధిత అధికారుల పర్యవేక్షణ కొరవడిందనే విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందించి ప్రైవేట్ ఆస్పత్రులపై కొరడా ఝులిపించాలని ప్రజలు కోరుతున్నారు. అదేవిధంగా ప్రభుత్వ వైద్య అధికారులు కూడా గ్రామాలలో అవగాహన సదస్సు లతోపాటు ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి
డీఎంహెచ్ కోటాచలం



జిల్లాలో విష జ్వరాలను తగ్గించే ఏర్పాట్లు చేస్తున్నాము. ప్రధానంగా హుజుర్ నగర్,కోదాడ,సూర్యాపేట తదితర ప్రాంతాల్లో డెంగ్యూ కేసులు నమోదయ్యాయి. విష జ్వరాలు అధికంగా ఉన్న ప్రాంతంలో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగింది. అదే విధంగా జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నాం. ప్రస్తుతానికి జిల్లాలో జులై నెలలో 172,ఆగస్టులో 146 డెంగ్యూ కేసులు నమోదయ్యాయి. ఇంతవరకు ఎవరికి కూడా ప్రాణ హాని జరగలేదు. ప్రధానంగా జిల్లాలో ఆశలు, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, సూపర్వైజర్లు ఎప్పటికప్పుడు జిల్లాలో విధులు నిర్వర్తిస్తూ విష జ్వరాలు నియంత్రించే ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రజలు కూడా పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. ఇండ్లలలో నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తగా వుంటూ దోమలు నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలో 20 వేల టీమ్ లు పనిచేస్తున్నాయి.39406 ఇండ్ల వద్ద స్ప్రే కొట్టించడం జరిగింది. దాదాపుగా 60 వేల ఇండ్లను కవర్ చేయడం జరిగింది. కాగా 13709 ఇండ్లలలో లార్వా సర్వే నిర్వహించగా అందులో 603 ఇండ్లు పాజిటివ్ గా రిజల్ట్ రావడం జరిగింది. ప్రజలు ప్రభుత్వ హాస్పిటల్ లో ఫ్రీ వైద్యం పొందాలని కోరారు. ప్రయివేటు హాస్పిటల్ వాళ్ల అధిక ఫీజులు వసూల్ చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

జూనియర్ డాక్టర్‌పై సామూహిక లైంగికదాడిని ఖండించండి

- వ్యకాస రాష్ట్రకార్యదర్శి కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ-భువనగిరి అర్బన్

కలకత్తాలోని జూనియర్ డాక్టర్‌పై సామూహిక లైంగికదాడికి పాల్పడి, హత్య చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ డిమాండ్ చేశారు.శనివారం స్థానిక సుందరయ్యభవన్ భువనగిరిలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 26, 27, 28వ తేదీలలో ఆ సంఘం రాష్ట్ర శిక్షణా తరగతులు హైదరాబాదులో నిర్వహిస్తున్నామని తెలిపారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానవల్ల వ్యవసాయరంగం మొత్తం దెబ్బతిని దానిమీద ఆధారపడి జీవిస్తున్న వ్యవసాయ కార్మికులు ఉపాధి లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. 78 ఏండ్ల భారతావనిలో నేటికీ వ్యవసాయ కూలీలకు నూటికి 80శాతం మందికి సెంటుభూమి లేదన్నారు.మరోపక్క ఉండడానికి ఇల్లు, పని చేసుకుని బతకడానికి ఉపాధి లేక వలసబతుకులతో తమ తమ జీవితాలను కొనసాగిస్తున్నారని తెలిపారు. అనేక పోరాటల ఫలితంగా వచ్చినా జాతీయ గ్రామీణ ఉపాధి హామీచట్టానికి బడ్జెట్‌లో నిధులు తగ్గించడం వల్ల పనులు దొరకడం లేదని మున్సిపల్ పట్టణాల పేరుతో చిన్నచిన్న గ్రామాలను మున్సిపల్ పట్టణాలుగా చేయడం వల్ల ఉపాధి పనులు బంధు అవ్వడం వల్ల వ్యవసాయ కార్మికులు ఇబ్బందులు



పడుతున్నారని తెలిపారు.పట్టణాల్లో జాతీయ గ్రామీణ ఉపాధి పనులను ప్రారంభించి అందరికీ ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు జెల్లెల పెంటయ్య, గంగాదేవి సైదులు, జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్లఅంజయ్య, జూకంటిపౌల్, జిల్లా సహాయ కార్యదర్శులు సిరిపంగిస్వామి, గుంటోజీ శ్రీనివాస్‌చారి, జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ బాలయ్య, బోయ యాదయ్య, సిలువేరు ఎల్లయ్య, కొండాపురం యాదగిరి, మెతుకు అంజయ్య పాల్గొన్నారు.

నిందితులను శిక్షించేంతవరకు పోరాటాన్ని కొనసాగిస్తాం

- ఐఎంఏ నకిరేకల్ అధ్యక్షులు డాక్టర్ రాపోలు రఘునందన్

నవతెలంగాణ-నకిరేకల్

వైద్య విద్యార్థిపై చేసిన పాశవిక దాడి నిందితులను కఠినంగా శిక్షించేంతవరకు పోరాటాన్ని కొనసాగిస్తామని ఐఎంఏ నకిరేకల్ శాఖ అధ్యక్షులు డాక్టర్ రాపోలు రఘునందన్



పేర్కొన్నారు. శనివారం నకిరేకల్ పట్టణంలో కలకత్తాలో వైద్య విద్యార్థి పై జరిగిన పాశవిక దాడిని నిరసిస్తూ ఒకరోజు వైద్య సేవలు నిలుపుదల చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. నకిరేకల్ మెయిన్ సెంటర్ లో మానవహారం నిర్వహించిన తర్వాత స్థానిక ప్రభుత్వాసుపత్రిలో వారు మాట్లాడారు. రోగులకు వైద్య సేవలు అందించడంలో ముందున్న మహిళ వైద్యులపై వాసవిక దాడులు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. సమాజంలో నాగరికత పెరుగుతున్న క్రమంలో మహిళా వైద్యురాలు సామూహిక అత్యాచారానికి గురికావడం బాధాకరమన్నారు. ప్రభుత్వం స్పందించి నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ కార్యదర్శి కే గౌతంరెడ్డి, ప్రతినిధులు చెరుకు సుధాకర్, ఆర్. వీరబ్రహ్మం, నలోగ్స్ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ రాపోలు మంజుల, వైద్యులు కే సుష్మ, శ్రీనాథ్ నాయుడు, పూర్ణచందర్, సోమ సంతోష్, సోమ సుశ్రుత, పి. రమేష్, దివ్య, గోలి వెంకటరమణ, శ్రీకాంత్, ఇట్టి మల్ల అమృత రావు, ప్రభుత్వ వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.

రైతు రుణమాఫీకి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ కొరకు కట్టుబడి పనిచేస్తుందని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు.శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రుణమాఫీ ప్రక్రియ కొనసాగు తుందని, ఇతర పక్షాలకు చెందిన వారు పనిగట్టుకొని కాంగ్రెస్‌పై బురద జల్లడం సరికాదన్నారు.రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్ని చర్యలు తీసుకుంటున్నారన్నారు.ప్రభుత్వపథకాల అమల్లో, రుణమాఫీ అమల్లో చిన్నచిన్న తప్పిదాలుంటే సరిదిద్దేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రజాల సమస్యల పరిష్కారం కొరకు కార్యకర్తలతో వాలంటీర్లుగా పని చేయించుకోవాలన్నారు. కాంగ్రెస్‌ను కేటీఆర్ విమర్శించడం మానుకోవాలని, ఏదైనా విమర్శిస్తే కేసీఆర్ విమర్శించాలన్నారు.మాజీ సీఎం కేసీఆర్ ఫామ్ హౌస్‌కు పరిమితమయ్యారని, రాజకీయాల్లో ఉన్నారో లేరో తెలియదని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో 9 ఏండ్లలో చేయని అభివృద్ధి, కాంగ్రెస్ ప్రభుత్వానికి 9 నెలల్లో ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. విమర్శలు మానుకోవాలని హితవు పలికారు.

అసంపూర్తిగా ఉన్న పీడబ్ల్యూడీ రోడ్డును పూర్తిచేయాలి

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని మార్కండేయ దేవాలయం నుండి వలిగొండ రోడ్డు వరకు



నిర్మాణం చేస్తున్న పీడబ్ల్యూడీ రోడ్డును పూర్తిచేయాలని డిమాండ్‌చేస్తూ టీడీపీ మున్సిపల్ అధ్యక్షులు సుంకరి జంగయ్యగౌడ్ ఆధ్వర్యంలో శనివారం ఆ పార్టీ నాయకులు అసంపూర్తిగా ఉన్న రోడ్డును సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షులు బడుగు లక్ష్మయ్య మాట్లాడారు. ఈ రోడ్డుకు కంకర పోసి మూడు నెలలు గడుస్తున్నా రోడ్డును పూర్తిచేయక పోవడంతో వాహనదారులు ప్రయాణం చేస్తూ ప్రమాదాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. రోడ్డు పక్క నుండి డ్రయినేజీ నిర్మాణం చేసినప్పటికీ పూర్తికాకపోవడంతో ప్రమాదకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల ప్రధానకార్యదర్శి వర్కాల వెంకటేశంగౌడ్, మున్సిపల్ ప్రధానకార్యదర్శి సిలివేరు రాజు, మండల ఉపాధ్యక్షులు నల్ల పర్వతాలుయాదవ్, గోవిందాచారి, చెరుకు అశోక్‌గౌడ్, గోశిక పాండు, యాట వెంకటేశం, పాశం రఘుపతి, సంజయ్ పాల్గొన్నారు.

గ్రామాలకు తరలిన బీఎస్సీ అగ్రికల్చర్ విద్యార్థినులు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ కళాశాల బీఎస్సీ (వ్యవసాయం), 4 వ సంవత్సరం చదువుతున్న 46 విద్యార్థినులు గ్రామీణ వ్యవసాయ అనుభవ కార్యక్రమంలో భాగంగా భువనగిరి మండలంలోని వివిధ గ్రామాలలోకి వెళ్లారని ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ అనిల్ కుమార్ తెలిపారు.శనివారం ఆయన విద్యార్థినులతో కలిసి మాట్లాడారు. ఏరువాక కేంద్రం యాదాద్రి భువనగిరి వారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు.విద్యార్థినులు 4 నెలల పాటు గ్రామీణ ప్రాంతాలలో ఉండి వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ విషయాలపైన అవగాహన చేసుకుని. ఏరువాక కేంద్రం నుండి ఆధునిక వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు చేరవేస్తారన్నారు.విద్యార్థినులు మూడేండ్ల కళాశాల చదువు తర్వాత ఇక రైతులకు నేరుగా సేవ చేసే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఏరువాక కేంద్రం భువనగిరి ప్రధాన శాస్త్రవేత్త, బి. అనిల్ కుమార్, శాస్త్రవేత్త కె మమత పర్యవేక్షణలో జరుగుతున్నదన్నారు.వ్యవసాయ కళాశాల, రాజేంద్రనగర్ నుండి అసోసియేట్ ప్రొఫెసర్, నిర్మల, ప్రిన్సిపాల్ నరేంద్రరెడ్డి పర్యవేక్షణలో జరుగుతున్నదని, విద్యార్థుల వెంబడి అభ్యుదయ రైతు కంచి మల్లయ్య ఉన్నారు. భువనగిరి మండలంలోని అనాజిపురం, బొల్లెపల్లి, గౌస్‌నగర్, తాజ్‌పూర్, కునూరు, వీరవెల్లి, వీరవెల్లి, మోటకొండూరు, ముత్తిరెడ్డిగూడెం, నాగిరెడ్డిపల్లి ఒక్కో గ్రామానికి ఐదుగురు చొప్పున గ్రామీణ పనులు నేర్చుకోనున్నట్లు తెలిపారు.

డాక్టర్ల సమ్మెకు సీపీఐ(ఎం) సంపూర్ణ మద్దతు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

కోల్‌కత్తాలోని ఆర్‌జి కర్ మెడికల్ కాలేజీలో ట్రైనీ డాక్టరుపై అత్యాచారం చేయడం, హత్య చేసినందుకు నిరసనగా శనివారం రాష్ట్రంతో సహా దేశ వ్యాపితంగా సాగుతున్న డాక్టర్ల సమ్మెకు సిపిఎం మద్దతు ప్రకటిస్తుందని జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో డాక్టర్లకు ప్రత్యేకించి మహిళా డాక్టర్లు, నర్సులు ఇతర మహిళా స్టాఫ్ కు భద్రత కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. దోషులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అరెస్టు చేయకపోతే దేశవ్యాప్తంగా ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమిస్తారని ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఇద్దరు ఇంజనీరింగ్ విద్యార్థులకు ల్యాప్ ట్యాప్ లు అందజేసిన మంత్రి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నల్లగొండ మండలం పెద్ద సూరారం గ్రామానికి చెందిన ఎన్నారైలు ఏడుదొడ్ల శ్రవణ్‌కుమార్‌రెడ్డి-సృజన, ఏడుదొడ్ల ఓం ప్రకాష్‌రెడ్డి-హిందుల సహకారంతో ఇద్దరు ఇంజనీరింగ్ విద్యార్థులకు శనివారం నల్గొండలోని క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేతుల మీదుగా రెండు ల్యాప్ ట్యాప్‌లను అందజేశారు. పెద్దసూరారం గ్రామానికి చెందిన ఇంజనీరింగ్ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని జాకటి పూజిత, నల్లగొండకు చెందిన ఇంజనీరింగ్ ప్రథమ సంవత్సరం విద్యార్థిని గాదే స్ఫూర్తికి ఈ ల్యాప్టాప్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, ప్రతీక్ ఫౌండేషన్ సీఈఓ ఎంవి గోనారెడ్డి, నల్లగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏడుదొడ్ల వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమస్యను పరిష్కరించకుంటే సమ్మె బాట

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఆరోగ్య మిత్రల ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించకుంటే సమ్మె బాట పడతామని మిర్యాలగూడ డివిజన్ ఆరోగ్య మిత్రులు తెలిపారు. శనివారం మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ కు తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ సమ్మె నోటీసులు అందజేసి మాట్లాడారు . ఆరోగ్యశ్రీ సిబ్బంది వేతనాలు పెంచాలని ఆరోగ్య మిత్ర క్యాడర్ డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్ గా మార్చాలని కోరారు. ఆరోగ్య మిత్రాల వేతనం నెలకు రూ 22, 750 అందించాలని కోరారు. పి ఆర్ సి ని అమలు చేసి కనీస వేతనం నెలకు 35వేలు పెంచాలని వారు డిమాండ్ చేశారు. వేతనాలను అవుట్సోర్సింగ్ విధానంలో కాకుండా ట్రస్టు ద్వారా చెల్లించి



కాంటాక్ట్ విధానంలోకి మార్చాలని వారు కోరారు కార్యక్రమంలో ఆరోగ్య మిత్రాలు బషీరుద్దీన్, పేరెల్లి శేఖర్, కంప సాటి నాగరాజ్, చందాల ఇందిరా రాణి, చేన్నబోయిన సుజాత, కందుల సాలయ్య, రామగిరి సుధాకర్, పల్లె కృష్ణ, సునీత, జుబేదా తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు శిక్షణా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలి

- చనిపోయిన ఓటర్లను జాబితా నుండి తొలగించాలి
- కుటుంబం మొత్తం ఒకే పోలింగ్ కేంద్రంలోకి వచ్చేలా చూడాలి
- కలెక్టర్ నారాయణరెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం పై ముందస్తు ఏర్పాట్లలో భాగంగా బిఎల్ఓ మొదలుకొని ఏఈఆర్ఓల వరకు ముందుగా జిల్లాస్థాయి శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశించారు. అన్ని పోలింగ్ కేంద్రాల వారిగా బిఎల్వోలు, బిఎల్ఓ సూపర్వైజర్లను నియమించాలని ఆదేశించారు. శనివారం ఓటరు జాబితా సవరణ సందర్భంగా ముందస్తు ఏర్పాట్ల పై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. సోమవారం నాటికి అన్ని పోలింగ్ కేంద్రాలకు బిఎల్వోలు, బిఎల్ఓ, సూపర్వైజర్ల నియామకాన్ని పూర్తిచేయాలని అనంతరం బిఎల్ఓ మొదలుకొని ఏఈఆర్ఓ వరకు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని, ఓటరు జాబితాకు సంబంధించిన అన్ని అంశాలను ఎప్పటికప్పుడు అవగాహన కలిగి ఉండేలా బిఎల్ఓ నుండి ఏఈఆర్ఓ వరకు ఒక వాట్సాప్ గ్రూప్ ను ఏర్పాటు చేయాలని చెప్పారు. ఓటరు జాబితా పై నిర్వహించే ఇంటింటి పరిశీలన ను బిఎల్వోలు సక్రమమైన పద్ధతిలో నిర్వహించేలా శిక్షణ ఇవ్వాలని చెప్పారు. అన్ని ఫారాలకు సంబంధించిన రిజిస్టర్ లను నిర్వహించాలని, ఓటరు లిస్టుతో పాటు,



బిఎల్ఓ రిజిస్టర్లు అప్పగించాలని అన్నారు.

బిఎల్ఓల ఖాళీలను తక్షణమే చేపట్టాలి...

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ బిఎల్వోల ఖాళీలు ఉన్నచోట తక్షణమే నియామకం చేపట్టాలని,శిక్షణ కార్యక్రమాలను నిర్వహించాలని, ప్రతిబిఎల్ఓ కు ఓటరు జాబితాను అందజేసి ప్రతి గ్రామం వారిగా వారి పోలింగ్ కేంద్రం పరిధిలోకి వచ్చే మ్యాప్ ను సైతం ఇవ్వాలని, ఇంటి నెంబర్లు,వారి పోలింగ్ కేంద్రం పరిధిలో ఎంతమంది ఓటర్లు ఉన్నారు, ఆ పరిధిలో ఎంతమంది ప్రముఖ ఓటర్లు ఉన్నారనే వివరాలను సైతం బిఎల్ఓ లకు అప్పగించాలని తెలిపారు. .ఈ వీడియో కాన్ఫరెన్స్ కు రాష్ట్ర స్థాయి నుండి అదనపు సి ఈ ఓ లోకేష్ కుమార్ పాల్గొనగా,జిల్లా నుండి జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్లు టీ పూర్ణచంద్ర, జే శ్రీనివాస్, నల్గొండ, మిర్యాలగూడ, దేవరకొండ ఆర్డీవోలు రవి, శ్రీనివాసరావు, శ్రీరాములు, ఎలక్షన్ డిటి విజయ్ హాజరయ్యారు.

శ్రీ మద్దెలమ్మ దేవాలయంలో హోమం

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని మణికంఠ నగర్‌లోని శ్రీశ్రీశ్రీ మరుద్వతి (మద్దెలమ్మ) దేవాలయంలో 8వ వార్షికోత్సవం సందర్భంగా శనివారం భక్తులు సుప్ర భాతం,హోమం, నూతన పంచముఖ హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన, నవగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో దేవాలయ వ్యవస్థాపక అధ్యక్షులు గోశిక స్వామి ,కమిటీ నాయకులు గోశిక రవి, గుర్రం నర్సింహా, గంజి రామచంద్రం, జెల్ల నర్సింహా, జెల్ల రమేశ్, గోశిక రాజేందర్, మాజీ ఎంపీటీసీ గోశిక సుమతికరుణాకర్, కోడి వనిత, వనం జయశ్రీ, బడుగు శ్రీరాములు, గోశిక నర్సింహా, అంజయ్య భాస్కర్, కృష్ణ, బాలరాజు పాల్గొన్నారు.

మంత్రి సహకారంతో లో లెవెల్ వరద కాల్వలో ఉన్న కంప చెట్ల తొలగింపు

నవతెలంగాణ-మాడుగులపల్లి



మండలంలో గల లో లెవెల్ వరద కాల్వ లో బాగా చెట్లు పెరిగి ఉండడంతో అట్టి విషయాన్ని ఆర్ అండ్ బి, సినిమాటోగ్రఫీ మంత్రి మాన్య శ్రీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా శనివారం తన సొంత డబ్బులతో 200 జెసిబి మిషన్ పంపించి తక్షణమే కాల్వలోని చెట్లని తొలగించాలని తెలియపరచడంతో తాజా మాజీ జెడ్పిటిసి పుల్లెంల సైదులు కార్యక్రమాన్ని కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. కార్యక్రమంలో అర్రూరి నరేష్, దాచారం కాంగ్రెస్ గ్రామశాక అధ్యక్షులు రామ చారి, యర్రమాద శ్యాంసుందర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సత్తిరెడ్డి, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

అధైర్య పడొద్దు అండగా ఉంటా: ఎమ్మెల్యే

నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ ప్రాంత ప్రజలు అధైర్య ఆడొద్దు, అండగా ఉంటూ కంటికి రెప్పలా కాపాడుకుంటానని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పిఏ పల్లి మండలానికి చెందిన 60 మంది లబ్ధిదారులకు రూ. 17లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్లయ్య యాదవ్, కుక్కల గోవర్ధన్ రెడ్డి, సతీష్‌రెడ్డి, మాజీ ఎంపీపీ భవాని పవన్ కుమార్, కసిరెడ్డి నారాయణరెడ్డి, రాజమ్మ నారాయణ, చంద్రరెడ్డి, శేఖర్‌రెడ్డి, శ్రీనివాస్, రామలింగం, సైదులు, అగ్గర్ , పాండు నాయక్, దానయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
ఆదివారం | ఆగస్టు18, 2024 | www.navatelangana.com

విద్యుత్ దరఖాస్తుల సవరణకు అవకాశం

నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్

ప్రజాపాలన లో మొదట విద్యుత్ సబ్సిడీ కోసం దరఖాస్తు చేసుకున్న కొందరు లబ్ధిదారుల కు సైట్ లో గతంలో కరెంట్ నాట్ అప్లైడ్ అని ఉన్నవాటికి సరి చేయుటకు అవకాశం ఉన్నదని ఎంపీడీవో హాసీం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నాట్ అప్లైడ్ అని ఉన్న వారికి సబ్సిడీ రావడం లేదు. కాబట్టి ఆ ఆప్షన్ ను సరిచేసుకునేందుకు అవకాశం ఉన్నందున దరఖాస్తు దారుడు విద్యుత్ బిల్లు, ఆధార్ కార్డు, రేషన్ కార్డు మొబైల్ ఫోన్ తో ఎంపీడీవో కార్యాలయం కు వచ్చి సబ్సిడీ దరఖాస్తు ను సరి చేసుకొవాలని కోరారు.గతంలో చేసిన దరఖాస్తు లో తప్పును సరి చేసుకోవడానికి మాత్రమే అవకాశం ఉందనీ తెలిపారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకొగా దరఖాస్తులో తప్పులు ఉన్నవారు మాత్రమే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

విద్యార్థులకు ప్రోత్సాహక నగదు పంపిణీ

నవతెలంగాణ-నకిరేకల్



మండలంలోని చందుపట్ల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి పరీక్షలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గ్రామానికి చెందిన పండితులు డాక్టర్ రంగాచార్య ఆయన తండ్రి పేరు మీద ప్రతిభా పురస్కారాలు పంపిణీ చేశారు. పదవ తరగతిలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్న విద్యార్థి కి రూ 10,000, ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థికి రూ. 5000 నగదు అందించడంతోపాటు ప్రశంసా పత్రం అందజేసి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి గొడ్డేటి గంగయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహ, మాజీ ఎంపీటీసీ ఇమ్మడపాక లక్ష్మీ వెంకన్న, డాక్టర్ టంగుటూరి సైదులు, దోసపాటి వెంకటనారాయణ, గంట అంజయ్య, వివేకానంద, అంబేద్కర్ యువజన మండలి సభ్యులు, గ్రామ ప్రజలు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

కృష్ణా జలాలతో నల్గొండ జిల్లాను సస్యశామలం చేయడమే లక్ష్యం

- రోడ్డు భవనాల, సినిమా ఫొటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

కృష్ణ జలాలతో నల్గొండ జిల్లాను సస్యశామలం చేయడమే తమ లక్ష్యం అని రోడ్డు భవనాల, సినిమా ఫోటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు.మండలంలోని యల్లారెడ్డిగూడెంలో శనివారం జరిగిన ఓ కార్యక్రమంకు ఎమ్మెల్యే వేముల వీరేశంతో కలిసి వచ్చిన సందర్భంగా శనివారం మాట్లాడారు. త్వరలోనే లక్ష ఎకరాలకు సాగు, తాగు నీరందించే బ్రాహ్మణవెల్లంల ఉదయ సముంద్రం ప్రాజెక్టును సీఎం రేవంత్రెడ్డి చేతుల మీదగా ప్రారంభిస్తామని తెలిపారు. బ్రాహ్మణవెల్లంలలోని ప్రాజెక్టులోనికి 16 మెగావాట్ల సామర్థ్యం ఉన్న రెండు మోటర్ల సాయంతో నీళ్ల నిపడం కోసం ట్రాయల్ రన్ నిర్వహించి సంబంధిత అధికారులు విజయవంతం చేసిన్నట్లు వివరించారు. నల్గొండలో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాలతో పాటు అదే రోజు ఉదయ సముంద్ర ప్రాజెక్ట్ పంపుమోటర్లకు సీఎం రేవంత్రెడ్డి చేతుల మీదగా స్విచ్ ఆఫ్ చేసి రిజర్వాయర్లో నీళ్లను నింపుతామని పునరుద్ఘాటించారు.

ఘనంగా భూపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు

మండల పరిధిలోని ఎల్లారెడ్డిగూడెం తాజా మాజీ ఉపసర్పంచ్ వడ్డే భూపాల్ రెడ్డి జన్మదిన వేడుకలను రోడ్డు భవనాల సినిమా ఫోటోగ్రఫీ శాఖ మాత్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శాసనసభ్యులు వేముల వీరేశం సమక్షంలో శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి వడ్డే భూపాల్ రెడ్డి కి శాలువాతో సన్మానించారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బత్తుల ఉష య్యా , మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య ఎస్ సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణలో ఒకేసారి రూ.2 లక్షల రైతు రుణమాఫీ చేశాం

రాష్ట్ర నీటిపారుదుల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్



చేసేదే చెప్తాం చెప్పిందే చేస్తామని ఇచ్చిన మాటకు కట్టుబడి స్వాతంత్ర్య భారత దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేసి చూపించామని రాష్ట్ర నీటి పారుదల, ఆయకట్టు అభివృద్ధి, ఆహారం , పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు.శనివారం పట్టణంలోని కాశీనాధం పంక్షన్ హాల్ నందు కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాలకు సంబంధించి రూ.2లక్షల రైతు రుణమాఫీపై రైతులకు ఉన్న సందేహాలను నివృత్తి చేసేందుకు నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే నలమాద ఉత్తమ్ పద్మావతిరెడ్డి, కలెక్టర్ తేజస్ నంద్‌లాల్‌పవార్‌తో కలిసి మాట్లాడారు.ఎవరికైనా రుణమాఫీ కాకపోతే సంబంధిత ఏఈఓలను, మండల వ్యవసాయ అధికార్లను కలిసి మీ ఆధార్ కార్డు నెంబర్లు ఇచ్చి పరిశీలించుకోవాలని మంత్రి తెలిపారు.రూ.2 లక్షల రుణం వరకు రైతుల పక్షాన ప్రభుత్వమే బ్యాంక్‌లకు కడుతుందని, రూ.2 లక్షలకు ఎక్కువ రుణం ఉంటే ఎక్కువ ఉన్నది రైతు కట్టిన వెంటనే ప్రభుత్వం రూ.2లక్షలు బ్యాంకులో వేస్తుందన్నారు.రుణమాఫీ కానీ వారు ఏమైనా సందేహాలు ఉంటే ప్రభుత్వం ఇచ్చిన సర్క్యులర్‌ను చూసుకొని అధికారులను కలవాలని తెలిపారు. కలెక్టర్ తేజస్‌నందలాల్‌పవర్ మాట్లాడుతూ జిల్లాలో మూడువిడతలలో ఎవరికైనా రుణమాఫీ కాకపోతే క్లస్టర్‌లో ఏఈఓ లు, మండలంలో ఏవోలు అందుబాటులో ఉంటారని, వారికి లాగిన్‌లు ఇవ్వడం జరిగిందన్నారు.మీ ఆధార్ కార్డు నెంబర్ చెప్పితే సంబంధిత లోన్ వివరాలు తెలియపరుస్తారని, అవసరమైతే ప్రింట్ కూడా ఇస్తారని తెలిపారు.రుణమాఫీ వ్యక్తుల వివరాలు తప్పుగా నమోదై ఉంటే వారికి మాఫీ కాలేదని, వాటిని సరిచేసుకోవచ్చన్నారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి,కోదాడ,హుజూర్‌నగర్ నియోజకవర్గాల వ్యవసాయ అధికారులు,రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

యువత స్వయం ఉపాధిని ఎంచుకోవాలి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



యువత ఉద్యోగాల కోసం పోటీ పడుతూనే వృధాగా ఉండకుండా ఏదో ఒక స్వయం ఉపాధి పని ఎంచుకోవాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. శనివారం పట్టణంలోని సాగర్ రోడ్లో నూతనంగా ఏర్పాటు చేసిన కాకతీయ గ్రాండ్ రెస్టారెంట్ హోటల్ ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఉద్యోగాల కోసం పోటీ పడుతూనే ఏదో ఒక స్వయం ఉపాధిని ఎంచుకోవడం ద్వారా వారి కుటుంబం ఆర్థికంగా బలపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఊట్కూరు వేమన్ రెడ్డి, మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్, జడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగంధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొడ్డుపల్లి సైదులు, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు చిక్కుడు గుండాలు, మాజీ ఎంపీటీసీ ఇస్లావత్ శంకర్ నాయక్, మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్, ఏ కుల సురేష్, మంగ్యా నాయక్, కొర్ర రామ్ సింగ్, హోటల్ నిర్వాహకులు ఎం. మహేందర్, వివేక్, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పాలన కాంగ్రెస్‌తోనే సాధ్యం

ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి

నవతెలంగాణ-చివ్వెంల



ప్రజా పాలన కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని మోదీనిపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు శత్రు నాయక్, సగరపు ప్రసాద్ ఆధ్వర్యంలో బేడ బుడగ జంగాల 50 కుటుంబాలు సుమారు 200 మంది వైట్ హౌస్ లో కాంగ్రెస్‌లో చేరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉన్నదని పార్టీలో చేరిన వారికి ప్రతి ఒక్కరికి సముచిత న్యాయం చేస్తామని వెల్లడించారు. పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తోడ్పడాలని కోరారు. వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు ప్రభుత్వం చేసే అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేనారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వీరన్న నాయక్, నాయకులు నాగు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు పోడు భూముల పట్టాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలి

పెండింగ్ దరఖాస్తు వివరాలను అందజేయాలి

ఎక్కడ నూతన ఆక్రమణలు జరగడానికి వీల్లేదు

మంత్రి కొండా సురేఖ

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



అర్హులకు పోడు భూముల పట్టాలు అందించేందుకు చేపటిష్ట కార్యాచరణను పకడ్బందీగా అమలు చేయాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాయశాఖ మంత్రి కోండా సురేఖ తెలిపారు. శనివారం ఆమె హైద్రాబాద్ నుండి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ (సీతక్క)తో కలిసి పోడు భూముల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలో ఇప్పటివరకు ఆమోదించిన ఆర్ఓఎఫ్ఆర్ దరఖాస్తుల పట్టాలు లబ్దిదారునికి చేరాయో లేదో నివేదిక అందించాలని, ఇప్పటివరకు పంపిణీ చేసిన పోడు పట్టాల వివరాలు, పెండింగ్ ఉన్న దరఖాస్తులు, ప్రస్తుతం క్షేత్ర స్థాయిలో సాగు జరుగుతున్న అటవీ భూముల వివరాలతో కూడిన నివేదిక అటవీశాఖ, గిరిజన శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు సంయుక్తంగా రూపొందించి సమర్పించాలని మంత్రి ఆదేశించారు. పోడు భూముల పట్టాల కోసం పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, అర్హత ఉంటే వారికి పట్టాల పంపిణీకి చర్యలు తీసుకోవాలని, సదరు దరఖాస్తును తిరస్కరించే పక్షంలో దానికి గల కారణాలను స్పష్టంగా తెలియజేస్తూ నివేదిక అందించాలని అన్నారు. ఆర్ఓఎఫ్ఆర్ చట్టం ప్రకారం గతం నుంచి సాగు చేసుకుంటున్న అటవీ భూములకు మాత్రమే పట్టాలు అందించాలని, కొత్తగా రాష్ట్రంలో ఇంచ్ అటవీ భూమి కూడా సాగు చేయడానికి వీలు లేదని, అటవీ భూముల సంరక్షణకు అటవీశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, ఎక్కడా నూతన ఆక్రమణలు జరగడానికి వీలులేదని మంత్రి స్పష్టం చేశారు. ఆర్ఓఎఫ్ఆర్ చట్టం పై ప్రజలకు సంపూర్ణ అవగాహన కల్పించాలని, తెలంగాణ రాష్ట్ర గిరిజనులకు, ఆదివాసీలకు మాత్రమే పట్టాలు మంజూరు చేయాలని, వలస వచ్చి నూతనంగా అటవీ ప్రాంతంలో చెట్లు నరికివేత చేయాలని చూస్తే కఠినంగా వ్యవహరించాలని మంత్రి పేర్కొన్నారు.రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ, గిరిజనులకు అటవీశాఖ వ్యతిరేకం అనే భావన తొలగించే విధంగా పని చేయాలని అన్నారు. అటవీ భూముల్లో స్మగ్లింగ్ జరగకుండా పక్కా నిఘా ఏర్పాటు చెయ్యాలని మంత్రి సీతక్క ఆదేశించారు. పెండింగ్ పోడు భూముల పట్టా దరఖాస్తులను మరోసారి పరిశీలించాలని సూచించారు. ఆర్ఓఎఫ్ఆర్ చట్ట ప్రకారం అర్హులందరికీ పట్టాలు అందజేయాలని తెలిపారు. అటవీ భూముల అనుమతుల కారణంగా గిరిజన, ఆదివాసీ ప్రాంతాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, అనుమతులు త్వరగా వచ్చేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధతో చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. పట్టాలు మంజూరు చేసిన పోడు భూములలో రైతులు పామ్ ఆయిల్, జీడి మామిడి తోటలు మొదలగు లాభదాయక పంటలు సాగు చేసేలా రైతులకు అవసరమైన సహకారాలు, సూచనలు అందించాలని మంత్రి తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు డిఎఫ్ఓ రాజ శేఖర్, జిల్లా అదనపు కలెక్టర్ జె శ్రీనివాస్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి, హౌసింగ్ పిడి రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

21న చలో హైదరాబాద్

విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం ఎదుట మహా ధర్నా

పోలే సత్యనారాయణ

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ఈనెల 21న పాఠశాలలో వంట బంద్ చేసి తమ సమస్యల పరిష్కారం కొరకు హైదరాబాద్ విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం ముందు జరిగే మహా ధర్నాకు పెద్ద ఎత్తున మధ్యాహ్న భోజన పథకం కార్మికులు తరలిరావాలని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి పోలే సత్యనారాయణ కార్మికులకు పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని చర్లపల్లి, కేశరాజుపల్లి, మర్రిగూడెం, గంధవారిగూడెం, అక్కలాయిగూడెం ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్మికులని కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు సుమారుగా ఏడు నుంచి ఎనిమిది నెలలు వేతనాలు, బిల్లులు, గుడ్ల బిల్లులు పెండింగ్లో ఉన్నాయన్నారు. పెరుగుతున్న ధరలకనుగుణంగా మెనూ చార్జీలు లేవని ధరలకు అనుగుణంగా మెనూచార్జి పెంచాలన్నారు. మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న కార్మికుల ఇతర సమస్యల పరిష్కారం కొరకు కార్మికులందరూ స్వచ్ఛందంగా వంట బందు చేసి పెద్ద ఎత్తున తరలిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు దొడ్డి ఆండాలు దేబోరా వెంకటమ్మ పందుల ముత్యాలి బొజ్జ అలివేలు ఏకుల మహేశ్వరి బేబమ్మ వెంకటమ్మ లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

నాకు నువ్వు రక్షణ నీకు నేను రక్ష మనందరం దేశానికి రక్ష- శ్రీకాంత్

నవతెలంగాణ-తుంగతుర్తి

రాఖీ తోబుట్టువుల మధ్య విడదీయరాని బంధాన్ని జరుపుకునే పవిత్రమైన పండుగ,సాంప్రదాయకంగా కుటుంబ వ్యవహారం అయితే, పాఠశాలలో రాఖీ వేడుకలు విద్యార్థుల మధ్య స్నేహం ఐక్యతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని డి ఆర్ ఆర్ ఎం పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీకాంత్ అన్నారు.శనివారం పాఠశాలలో ముందస్తుగా రాఖీ వేడుకలు నిర్వహించి మాట్లాడారు.పాఠశాలల్లో రాఖీ వేడుకలు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఎలా దోహదపడతాయో రాఖీ వేడుకల యొక్క ప్రాముఖ్యతను వివరించారు.రాఖీ అనేది బంధం యొక్క బలాన్ని, తోబుట్టువులు ఒకరికొకరు అందించే భద్రత భావాన్ని సూచిస్తుంది. నాకు నువ్వు రక్ష నీకు నేను రక్ష మనందరం దేశానికి రక్ష అంటూ నినాదాన్ని ఇస్తూ విద్యార్థులకు దేశభక్తి పెంపొందించే విధంగా సూచనలు ఇచ్చారు. అదేవిధంగా కనుమరుగవుతున్న మన సంస్కృతి సాంప్రదాయాలను నైతిక విలువలను కాపాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం మమత, షాహిన్, శోభ, ఉపేంద్ర విద్యార్థులు పాల్గొన్నారు.

రాఖీ ఆకారంలో గాంధీజీ విద్యార్థులు

నవతెలంగాణ-చండూరు

స్థానిక గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో రాఖీ పండుగ వేడుకలను శనివారం ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు రాఖీ ఆకారంలో కూర్చొని రాష్ట్ర ప్రజలకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. పాఠశాల బాలికలు బాలురకు రాఖీలు కట్టి, స్వీట్లు తినిపించారు. ఈ సందర్భంగా గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ అనుబంధాలను పంచుకునే పండుగ రక్షాబంధన్ అని, అన్నదమ్ములు, అక్కాచెల్లెళ్ల అన్యోన్యతకు చిహ్నం ఈ పండుగని అన్నారు. రాఖీనాడు సోదరీమణులు తమ సోదరులకు చేతికి రాఖీ కట్టి, ఆశీర్వాదం పొందుతారని, తన చెల్లి లేదా అక్కకు సోదరులు కట్నం లేదా మంచి గిఫ్ట్ ఇస్తుంటారన్నారు. రాఖీ పండుగ అంటే అన్నాచెల్లెళ్లకు, అక్క తమ్ముళ్లకు చాలా ఇష్టమైన పండుగ అని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ సత్యనారాయణ మూర్తి, పులిపాటి రాధిక, కందుల కృష్ణయ్య, విజయ కుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శాలిగౌరారం : మండల కేంద్రంలోని జెఎంజె ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ లో శనివారం రక్షాబంధన్ వేడుకలను నిర్వహించారు. విద్యార్థుల్లో కులమత తారతమ్య బేధాలు లేకుండా,సోదరి సోదరభావం పెంపోదించేదుకు విద్యార్థినిలతో విద్యార్థులకు రాఖీ కట్టించారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ఇంచార్జ్ పంతంగి జానయ్య,ప్రిన్సిపాల్ వెంగళి జానయ్య, ఉపాధ్యాయుల కొయ్యడ శివశంకర్, అబ్దుల్ సలాం,యాదయ్య,ఖాజా,లక్ష్మణ్, సువర్ణ, నాగలక్ష్మి, వెంకటమ్మ, పవిత్ర, సత్యవతి తదితరులు ఉన్నారు.

ఎస్ఆర్‌లో ..

నల్గొండ కలెక్టరేట్ : సోమవారం రాఖి పండగను పురస్కరించుకొని నల్లగొండ బైపాస్ చర్లపల్లిలోని ఎస్ఆర్ పాఠశాలలో శనివారం ముందస్తు రాఖి సంబురాలు జరిపారు. ఈ సందర్భంగా విద్యార్థినులు, విద్యార్థులకు రాఖిలు కట్టి సోదరి భావాన్ని చాటారు. ఎస్ ఆర్ నల్లగొండ జోనల్ ఇంచార్జి దోనాల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలుగు పండుగలు సంప్రదాయాన్ని చాటుతాయని, రాఖి పండుగ అన్న చెల్లెళ్ళ అనుబంధాన్ని తెలియ చేస్తుందన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ జోనల్ సతీష్ రెడ్డి, ప్రిన్సిపాల్స్ శ్రీనివాస్ రావు, రాజశేఖర్ రెడ్డి, కమలాకర్, ఏఓ సరితారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ నిర్వహణపై విద్యార్థిని శిక్షణ

నవతెలంగాణ-మిర్యాలగూడ

పీఏసీఎస్ నిర్వహణపై కోఆపరేటివ్ డిప్లమో కోర్స్ పూర్తి చేయబోతున్న విద్యార్థిని పేలపొలు రేణుక మిర్యాలగూడ పీఏసీఎస్‌లో శిక్షణ పొందుతున్నారు. తెలంగాణ కో ఆపరేటివ్ యూనియన్ హైదరాబాద్ లోని కో ఆపరేటివ్ డిప్లొమా కోర్సు పూర్తి చేసేందుకు 8 వ బ్యాచ్ లో అప్లై చేసి సీటు పొంది క్లాసులకు జూన్ 3 నుండి క్లాసులకు హైదరాబాద్ లో హాజరవుతూ షెడ్యూల్ ప్రకారం గా ఆగస్ట్ 14 నుండి 22 వరకు మిర్యాలగూడ పీఏసీఎస్‌లో శిక్షణ తీసుకుంటున్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ భూక్య వెంకన్న ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాసి నాలెడ్జ్ సంపాదించి, ప్రాజెక్టు రిపోర్టు తయారు చేసినట్లు విద్యార్థిని రేణుక తెలిపారు. సహకార సంఘ మెరుగైన అభివృద్ధికి సంబంధించిన కొన్ని సలహాలు, సూచనలు తీసుకున్నట్లు చెప్పారు. శిక్షణలో సహకారం అందించిన సొసైటీ సభ్యులకు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

పద్మా దేవి అమ్మవారికి ఒడిబియ్యం సమర్పణ

నవతెలంగాణ-నకిరేకల్

శ్రీ శైవ క్షేత్ర వనిత శక్తి ఇంటర్నేషనల్ (ధర్మో రక్షతి రక్షితః ట్రస్ట్) ఆధ్వర్యంలో శని వారం నకిరేకల్ పట్ట ణంలోని కందగట్ల సుష్మ శ్రీధర్ ఇంటివద్ద పద్మాదేవి అమ్మవారికి ఒడి బియ్యం కలిపే కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అక్కడి నుండి వడి బియ్యంతో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి చేరుకొని పద్మాదేవి అమ్మవారికి ఒడిబియ్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు రేపాల పరిమళ, ప్రధాన కార్యదర్శి ఉప్పల ప్రమీల, కోశాధికారి శ్రీకాకుళ హైమావతి, సభ్యులు కందగట్ల సుష్మ, ముప్పారపు జ్యోతి, ఉప్పల సులోచన పాల్గొన్నారు.

నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-అడవిదేవులపల్లి

అడవిదేవులపల్లి గ్రామానికి చెందిన పులుకూరి వెంకటేశ్వర్లు (86)వృద్ధాప్యంలో శుక్రవారం మృతిచెందాడు. ఆయన మృతదేహాన్ని శనివారం మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు సందర్శించి నివాళులర్పించారు. అదేవిధంగా అదేగ్రామంలో మృతిచెందిన మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్ మృతదేహాన్ని కూడా సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారు. నివాళులర్పించిన వారిలో బీఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ కొత్త మర్రెడ్డి, బండి వెంకటేశ్వర్లు, కొనకంచి సత్యనారాయణ , కాంగ్రెస్ నాయకులు బండి నాగేశ్వరావు, కొరె బోయిన రామయ్య ఉన్నారు.

రా రైస్‌మిల్ జిల్లా అధ్యక్షునిగా దుబ్బాక వెంకటరెడ్డి

నవతెలంగాణ-చిట్యాల

నల్లగొండ జిల్లా రా రైస్ మిల్ నూతన కమిటీని ఏకగ్రీవంగా శని వారం ఎన్ను కున్నారు. అధ్యక్షునిగా చిట్యాల మండలం నేరడ గ్రామానికి చెందిన దుబ్బాక వెంకటరెడ్డి, ఉపాధ్యక్షులుగా కొండూరు శేఖర్, ప్రధాన కార్యదర్శిగా మిర్యాల వెంకన్న ,కోశాధికారిగా సోమవారపు శ్రీనివాస్, కార్యదర్శిగా శేఖర్ ,కార్యవర్గ సభ్యులుగా పీకా నరసింహ, అలంపల్లి ఆనంద్ ,కుంభం ఉపేందర్ రెడ్డి లను ఎన్నుకున్నారు.

మోత్కుపల్లి నర్సింహులుకు కృతజ్ఞతలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ఉద్యమానికి మద్దతుగా నిలిచిన, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులును వారి నివాసంలో శనివారం ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో సన్మానించారు. 30 ఏండ్లుగా మాదిగ, ఉపకులాల కోసం పోరాడి ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను సాధించిన జాతి అధినేత మందకృష్ణ మాదిగను మోత్కుపల్లి నర్సింహులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు కోసం భవిష్యత్ కార్యాచరణతో పాటు పలు అంశాలపై చర్చించారు.

గ్రామాలను మరిచిన పంచాయతీ కార్యదర్శులు

- వారానికి ఒకసారి కూడా విధులకు వెళ్లని వైనం
- గ్రామాల్లో పేరుకుకుపోయిన సమస్యలు

నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్



మండల పరిధిలోని గ్రామాల్లో పంచాయితి కార్యదర్శులు సక్రమంగా విధులకు రావడం లేదని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపించారు. సర్పంచుల పదవీ కాలం పూర్తి అయిన కానుండి వారం లో ఒకటి రెండు రోజులు మాత్రమే వీధులకు వచ్చి కొద్ది సేపు మాత్రమే ఉండి వెళుతున్నారని ఆరోపించారు. గ్రామాల్లో పారిశుధ్యం ,తాగు నీరు సమస్య ల తో పాటు మరి కొన్ని సమస్యలు ఉన్నాయని అవి పరిష్కరించడంలో పంచాయతీ కార్యదర్శులు సక్రమంగా విధులకు రాక విఫలం అవుతున్నారని ఆరోపించారు. గ్రామాల అభివృద్ధి కోసం వచ్చే నిధులను దేనికోసం ఖర్చు చేస్తున్నారు అనేది తెలియకుండా ఉన్నారని తెలిపారు. కొన్ని గ్రామాల్లో పని చేసే కార్యదర్శులు ఇతర గ్రామాల కు ఇన్చార్జిలు గా చేస్తుండగా అక్కడి వారికి ఇక్కడ ఉన్నట్లు ,ఇక్కడి వారికి అక్కడ ఉన్నట్లు చెప్పుకుంటూ విధులకు రాకుండా తప్పించుకుంటున్నారని ఆరోపించారు. మండలంలో మొత్తం 30గ్రామాలకు గాను 25మంది విధులు నిర్వర్తిస్తుండగా ఇందులో ఇద్దరు కలెక్టరేట్ కు డిప్యూటేషన్ పై వెళ్ళారు. ఉన్న కార్యదర్శు లలో కొందరు సక్రమంగా విధులకు హాజరు కావడం లేదని విమర్శలు వస్తున్నాయి. నసీం పేట గ్రామ పంచాయతీ కార్యాలయానికి తాళం వేయకుండా గత కొన్ని నెలలుగా ఉంటుంది. రాత్రి వేళల్లో విందులు వినోదాలు కొనసాగుతున్నాయని ఆరోపణలు వచ్చాయి. ఈ గ్రామ పంచాయతీ కార్యదర్శి కి రామన్న గూడెం ఇన్చార్జి ఇవ్వడం తో ఇక్కడ పనులు కుంటు పడుతున్నాయని గ్రామస్తులు ఆరోపించారు. ఇప్పటికైనా గ్రామాల్లో కార్యదర్శులు సక్రమంగా విధులకు హాజరై గ్రామాల్లో సమస్య ల పరిష్కారానికి కృషి చేయాలని కోరుతున్నారు.

ఎంపిఓ రాజేష్ వివరణ...

30గ్రామాలకు గాను 25 మంది పంచాయతీ కార్యదర్శులు విధుల్లో ఉన్నారని అందులో ఇద్దరు డిప్యూటేషన్ పై వెళ్లగా మిగతావారు విధులలో కొనసాగుతున్నారని తెలిపారు. గ్రూప్స్ నోటిఫికేషన్ కారణంగా కొందరు సెలవుల్లో ఉండడం దీర్ఘకాల సెలవులు పెట్టడం జరిగిందని అయినా ఉన్నవారితో గ్రామాల్లో సమస్యలు పరిష్కరిస్తున్నామని తెలిపారు. విధులకు సక్రమంగా రాని పంచాయతీ కార్యదర్శిలపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

సుగుణ స్మార్ట్ సిటీ కాలనీవాసులు అప్రమత్తంగా ఉండాలి


సూర్యాపేట రూరల్ సిఐ సురేందర్ రెడ్డి

నవతెలంగాణ-చివ్వెంల

సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని కుడకుడలో ఉన్న సుగుణ స్మార్ట్ సిటీ కాలనీవాసులు అప్రమత్తంగా ఉండాలని సూర్యాపేట రూరల్ సీఐ సురేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం సుగుణ స్మార్ట్ సిటీ కాలనీవాసుల సమావేశానికి హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీవాసులు కొత్త వ్యక్తులు సంచరించినప్పుడు వారిని ప్రశ్నించాలని తెలిపారు. ఇంటి నుంచి బయటికి వెళ్లినప్పుడు పక్క ఇంటి వారికి చెప్పి వెళ్లాలని, యాత్రలకు, ఇతర గ్రామాలకు వెళితే తప్పకుండా పోలీసులకు సమాచారం అందించి వెళ్లాలన్నారు. దొంగలు ఇతర ప్రాంతాల నుంచి వస్తున్నారని ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. కాలనీ వాసులు సమన్వయంతో కలిసి ఉన్నప్పుడే దొంగలను పట్టుకోవచ్చు అన్నారు. పోలీస్ శాఖ ప్రజల పక్షాన ఎల్లప్పుడూ ఉంటుందని, భయపడాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో చివ్వెంల ఎస్సై వెంకట్ రెడ్డి, సుగుణ స్మార్ట్ సిటీ కమిటీ అధ్యక్షుడు దామిడి రమేష్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి ,భిక్షం, సునీత, శివ పార్వతి, మాధవి, చైతన్య, సురేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

లబ్దిదారునికి సీఎంఆర్ఎఫ్ రిలీఫ్ ఫండ్ చెక్

నవతెలంగాణ-శాలిగౌరారం



శాలిగౌరారం మండలం వల్లాల గ్రామం జోలం వారిగూడెం. జంగిలి నవీన్‌కుమార్‌కు సీఎంఆర్ఎఫ్ సహా యనిధి నుండి మంజూరైన రూ.60,000 వల్లాల గ్రామశాఖ ఆధ్వర్యంలో లబ్దిదారునికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ షేక్ ఇంతియాజ్ అహ్మద్, మాజీ యంపిటీసి మాదగోని కవిత రామలింగయ్య, యస్సీ సెల్ మండల అధ్యక్షులు పెరుమాండ్ల నరేష్, సీనియర్ నాయకులు గుండ్లపల్లి ఎబ్రాహీం, యూత్ కాంగ్రెస్ నాయకులు, నరిగె ఆంజనేయులు,జోలం నరేందర్, నాయకులు జోలం వెంకన్న, గట్టిగొర్ల సత్యనారాయణ, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

చలో రవీంద్ర భారతి ని జయప్రదం చేయండి

నవతెలంగాణ-మర్రిగూడ

రాష్ట్ర ప్రభుత్వం నేడు హైదరాబాద్ రవీంద్ర భారతిలో బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తున్న సందర్భంగా రాష్ట్ర నలుమూలల నుండి గౌడ కులస్తులందరూ వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని సర్దార్ సర్వాయి పాపన్న సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు చెరుకు లింగం గౌడ్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

నవతెలంగాణ-కేతపల్లి

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన సంఘటన కేతేపల్లి మండలంలోని ఉప్పలపహాడ్ గ్రామం శివారులో మూసి నది ఒడ్డున శుక్రవారం సాయంత్రం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గుర్తు తెలియని మగ వ్యక్తి మృతదేహం మూసి నది ఒడ్డున నీళ్లలో పడి ఉన్నదని ఉప్పల పహాడ్ గ్రామస్తులు తెలియజేయగా కేతెపల్లి పోలీసులు అట్టి మృతదేహాన్ని నక్రేకల్ ప్రభుత్వ మార్చురీకి తరలించారు. శవానికి సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియ రాలేదని చెప్పారు. మృతుడు వయస్సు: సుమారు 60 ఏండ్లు, బూడిద రంగు టీ షర్ట్ బ్లూ కలర్ ప్యాంటు ధరించి ఉన్నాడు. వివరాలు తెలిసినవారు 8712670180 నెంబర్ కు కాల్ చేయగలరని ఎస్సై ఎ శివ తేజ చెప్పారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-నాగార్జునసాగర్

అనారోగ్యానికి గురై ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబానికి అండగా ఉండాలని లక్ష్యంతో ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ అండ్ చెక్కులను లబ్దిదారులైన నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ ఐదో వార్డుకు చెందిన బుయ్యా కార్ లలిత బాయి 26,500/- వేమవరపు ప్రసాద్,22,500/- పైలాన్ కాలనీ ఏడవ వార్డుకు చెందిన ధార.కుసుమ కు 30,000/-రూ,, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను టిఆర్ఎస్ పార్టీ ఉద్యమ నాయకులు ఐదో వార్డ్ కౌన్సిలర్ హిరే కార్ రమేష్ జి సహకారంతో శనివారం చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా నాయకులు చెన్ను సుందర్ రెడ్డి, అల్లి పెద్ది రాజు, వడ్డే సతీష్ రెడ్డి, రమావత్ రవి నాయక్, వేమవరపు రాములు తదితరులు పాల్గొన్నారు.